ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

గురువారం 18, జూన్ 2026 8 పేజీలు




గోబెల్స్‌ని మించిన రేవంత్, ఇతర మంత్రులు

రాష్ట్ర ఆదాయం తగ్గుతుంది బాంబులేటి ఆదాయం రోజురోజుకు పెరుగుతుంది

వ్యవసాయ శాఖ మంత్రి అక్రమాలు రోజురోజుకు వెలుగులోకి వస్తున్నాయి

కమిషన్లు దండుకుంటున్న బట్టి

బీసీ మంత్రులు, ఎమ్మెల్యేల నోరు నొక్కుతున్న పొంగులేటి

రేవంత్ రెడ్డి పాలనలో విధ్వంసం తప్ప వికాసం లేదు

ప్రతి ఓటును కాపాడటంలో కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి

వచ్చే నెలలోనే సభ్యత్వ నమోదు ప్రారంభం

వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే ఖమ్మం కార్యకర్తల సమావేశంలో టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

# దండుపాళ్యం బ్యాచ్‌ని ఇంటికి పంపాలి

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త

తెలంగాణలో అధికారంలో ఉన్న దండుపాలెం బ్యాచ్ ని సాగనంపే రోజులు దగ్గరపడ్డాయని అది పాలేరు నుండే ప్రారంభం కావాలని తెలంగాణ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు(కేటీఆర్)పిలుపునిచ్చారు ..దండుపాలెం బ్యాచ్ కి లీడర్ గా ఉన్న సీఎం రేవంత్ రెడ్డికి బిఆర్ఎస్ కార్యకర్తలు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. బుధవారం ఖమ్మం రూరల్ మండలంలోని వెంకటగిరి క్రాస్ రోడ్డులో గల ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సంస్తా గత బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ పై కేటీఆర్ ప్రసంగించారు. హిట్లర్ దగ్గర పనిచేసే గోబెల్స్ నుంచి మంత్రులు పనిచేస్తున్నారని, హిట్లర్ ని ఆదర్శంగా తీసుకున్న సీఎం దేశంలో రేవంత్ రెడ్డి తప్ప ఎవరూ లేరని కేటీఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం పుష్కర కాలం తర్వాత ముష్కరుల పాలన కొనసాగడం దురదృష్టం అన్నారు. రాష్ట్ర రెవెన్యూ

2వ పేజీలో...



# రెవెన్యూ మంత్రి 'ఇసుక రీచ్' ప్రకటించవచ్చా !?

తీవ్ర కొరత వల్ల ఆయన ఈ హామి ఇచ్చారు

ముల్కలపల్లి వాగులో అనుమతి ఇప్పిస్తామన్నారు

సుప్రీం తీర్పుల నేపధ్యంలో ఇది జరిగేదేనా

"ఇసి" అనుమతులు అనివార్యం

ఇది లేనందుకేగా సీతమ్మసాగర్‌కి రూ.53.41 కోట్ల పెనాలిటీ

గ్రీన్ ట్రిబ్యునల్లో భంగపడ్డ తెలంగాణా సర్కార్

సత్తుపల్లి అశ్వారావుపేట నియోజకవర్గాల్లో అత్యయిక స్థితి

శాండ్ లేక నిలిచిన రూ.కోట్ల ప్రజాహిత పనులు

భారీ మిషనరీలతో తవ్వకాలు చేయకూడదు

ప్రత్యామ్నాయం దొరక్క తల్లడిల్లుతున్న కాంట్రాక్టర్లు

"వార్త" ప్రభావంతో నిలిచిపోయిన ఆంధ్రా రవాణా

**అశ్వారావుపేట, ప్రభాతవార్త :** సత్తుపల్లి అశ్వారావుపేట నియోజకవర్గాల పరిధిలో నిర్మాణానికి సిద్ధంగా ఉన్న వందల కోట్ల విలువైన ప్రజాహిత భవనాలకు పెద్దఎత్తున ఇసుక అవసరమున్నది. కానీ ఎటు చూసినా అంత పెద్దమొత్తంలో లభ్యత కనిపించడంలేదు. రెండు సిగ్మెంట్లలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు, అశ్వారావుపేటలో 100 పడకల ఆసుపత్రి, అలానే వ్యవసాయ కళాశాలలో అధునాతన భవన నిర్మాణాలు.. ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి. అత్యవసరంగా వీటికి ఇసుక కావాలి. ఐతే ఎక్కడినుంచి సమకూర్చుకోవాలో అర్థం కాక సర్కార్ తల్లడిల్లుతున్నది. దీంతో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మొన్నీమధ్యన సత్తుపల్లిలో ఈ సమస్యపై స్పందించారు. అనేకమంది ఇచ్చిన విజ్ఞప్తుల క్రమంలో రెడ్డి మాట్లాడుతూ "ముల్కలపల్లి వాగు నుంచి" అవసరమైన ఇసుక సేకరణకు తాను ఏర్పాట్లు చేస్తానని ప్రకటించారు. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఇంకేముంది సమస్య తీరిపోయిందని సంబరపడ్డారు. కానీ అది జరగాలంటే అనేక రాజ్యాంగ విఘ్నాలను దాటాల్సి ఉన్నది. అవేమిటో ఇక్కసారి చర్చిద్దాం.



2వ పేజీలో...



2వ పేజీలో...

# అభివృద్ధిపై "వైరా ఎమ్మెల్యే రాందాస్" స్పెషల్ ఫోకస్

ఈజీఎస్ నిధులు II పనులకు 1 కోటి 70 లక్షలు మంజూరు

జూలూరుపాడు పొలిమేర రోడ్డుకు 20 లక్షలు

వాగొడ్డుతండా వంతెన నిర్మాణానికి 30 లక్షలు

రెండు పంచాయతీల భవన నిర్మాణాలకు 45 లక్షలు

జూలూరుపాడు, ప్రభాతవార్త, జూన్ 17

వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ నియోజకవర్గ అభివృద్ధిపై స్పెషల్

# స్కూల్ బస్సులు ఎంతవరకు సురక్షితం

కాలం చెల్లిన వాహనాలతో విద్యార్థుల ప్రాణాలకు ముప్పు ?

గాలికి వదిలేసిన ఫిట్‌నెస్ ప్రక్రియ

నిద్ర వ్యవస్థలో ఆర్టీఏ అధికారులు

స్కూల్ బస్సుల చార్జీల పేరుతో దండుకుంటున్న ప్రైవేట్ విద్యా సంస్థలు

ఖమ్మం, ప్రభాతవార్త

పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థుల భద్రత విషయంలో స్కూల్ బస్సుల పాత్ర అత్యంత కీలకమైనది. తల్లిదండ్రులు తమ పిల్లలను సురక్షితంగా పాఠశాలకు చేరవేస్తారనే నమ్మకంతో ప్రతి నెలా వేల రూపాయల రవాణా ఛార్జీలు చెల్లిస్తున్నారు. అయితే అనేక ప్రైవేటు విద్యా సంస్థలు ఈ నమ్మకాన్ని



2వ పేజీలో...

# దండుపాలెం బ్యాచ్‌ని ఇంటికి పంపాలి

## మొదటి పేజీ తరువాయి..

రోజురోజుకు తగ్గుతుంది కానీ రెవెన్యూ మంత్రి ఆదాయం మాత్రం రోజురోజుకు వేలకోట్ల రూపాయలు పెరుగుతుందన్నారు. తెలంగాణలో వ్యవసాయం సంక్షోభంలో ఉంది కానీ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అక్రమాలు వెలుగు లోకి వస్తున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాకు చెందిన మరో మంత్రి భట్టి విక్రమార్క కమిషన్లు దండుకుంటూ కోట్ల రూపాయలు దోసుకుంటున్నాడని కేటీఆర్ విమర్శించారు. ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రుల వలన జిల్లాకు ఏ ప్రయోజనం లేదని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎలాగో అధికారంలోకి రాదు కనుక ఇప్పుడే దోచుకుందామని తీరిలో మంత్రులు అందిన కాటికల్లా దండుకుంటున్నారని కేటీఆర్ ధ్వజమెత్తారు. జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు మొనగాళ్లు కాదని మోసగాళ్లని అన్నారు. పొంగులేటి బాంబులేటి అని, ఆయన అవినీతి సామ్రాజ్యం వందల ,వేల కోట్ల పెరిగిపోయిందని పొంగులేటి కి సంబంధించిన వీడియోను, ఈడి చేసిన దాడుల పరంపరను కేటీఆర్ ప్రదర్శించారు. ఈ వీడియోను పాలేరు నియోజకవర్గం లోని ప్రతి ఇంటికి చేర్చాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఈడీ కేసుల నుండి తప్పించుకోవడానికి బాంబులేటి ఎవరి కాళ్లు మొక్కారని కేటీఆర్ ప్రశ్నించారు. తెలంగాణలో సుమారు కోటి ఎకరాల భూములను లిటిగేషన్లో ఉంచి వారి యజమానులను తన దగ్గరికి పిలిపించుకొని 20 నుండి 30 శాతం భూములను పొంగులేటి లాక్కుంటున్నాడని కేటీఆర్ ఆరోపించారు. అదేవిధంగా రాష్ట్రంలో బీసీ మంత్రులు, ఇతర ఎమ్మెల్యేల నోరులను పొంగిలేటి నొక్కుతున్నాడని, ములుగు జిల్లాలో 12 వేల క్యూబిక్ మీటర్ల ఇసుకను లాక్కున్నాడని, సమ్మక్క ,సారక్క టెండర్ల విషయంలో ఆ జిల్లాకు చెందిన మంత్రులను బెదిరించాడని కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డాడు. కలెక్టర్లను సైతం సెన్సు ఉందా అని సెన్స్ లేకుండా మాట్లాడుతున్నాడని అన్నారు. పాలేరులో 20 లక్షల ఇండ్లు కట్టి ఓట్లు అడుగుతానని లేదంటే రాజకీయాల నుంచి తప్పుకుంటానని చెప్పిన పొంగులేటి ఆ మాటపై నిలబడాలని ,దమ్ము ,ధైర్యం ఉంటే 20 లక్షల ఇండ్లు కట్టి చూపించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. మంత్రులకు విధ్వంసం తప్ప వికాసం తెలియదని, రాష్ట్రంలో రైతు దివాల తీశాడని ,రైతుబంధులేదని ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి అమలు చేయలేదని కేటీఆర్ విమర్శించారు. ఆరు గ్యారంటీలు 420 హామీలు అమలు చేస్తామని, గ్యారెంటీ కార్డులను పంచి పెట్టిన బట్టి ఇప్పుడు ఏం సమాధానం చెబుతాడని ప్రశ్నించారు. కెసిఆర్ లక్ష కోట్లు అప్పు చేస్తే ఎన్నో సంక్షేమ పథకాలను, సాగునీటి ప్రాజెక్టులను నిర్మించి నూతన చరిత్రను సృష్టించారని కానీ రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన రెండున్నర సంవత్సరాలలోనే నాలుగున్నర లక్షల కోట్ల అప్పులు చేశాడని ఆ చేసిన అప్పులతో ప్రజలకు ఏమి అందించాడని కేటీఆర్ ప్రశ్నించారు. అనంతరం ఎస్ ఐ ఆర్ పైన కార్యకర్తలకు కేటీఆర్ క్షుణ్ణంగా వివరించారు. బూతల వారీగా కమిటీల నిర్మాణం జరిపి అర్హులుగా ఉన్న ఏ ఒక్కరి ఓటు మిస్ కాకుండా చూడాల్సిన బాధ్యత బూత్ కన్వీనర్లపై ఉందన్నారు. ప్రతి బూత్ కన్వీనర్ ఆ బూతులోని ఓట్లపై సమగ్ర సమాచారం ఉండాలని బిఎల్వోలు ఇంటి దగ్గరికి వస్తే ఎస్ ఐ ఆర్ మ్యాపింగ్ విషయంలో ఓట్ల విషయంలో అతి జాగ్రత్తగా ఉండి ఓట్లను కాపాడుకోవాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ప్రతి బూతులో మెజారిటీ వస్తేనే రానున్న ఎన్నికల్లో కేసీఆర్ సీఎం అవుతారని ఆ దిశగా కార్యకర్తలు కష్టపడి పని చేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. వచ్చే నెలలో టిఆర్ఎస్ మెంబర్షిప్ కార్యక్రమం ప్రారంభమవుతుందని ఆ తర్వాత ఎంపిక చేసిన వారికి ప్రత్యక్ష శిక్షణ ఉంటుందని ప్రత్యేక యాప్ ద్వారా మెంబర్షిప్ ప్రక్రియ జరిగేలా ఏర్పాటు చేస్తున్నామని కేటీఆర్ తెలిపారు. రానున్న ఎన్నికల్లో కేసీఆర్ సీఎం చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

### పువ్వాడ, వద్దిరాజులతో కలిసి కేటీఆర్ రాక...

బీఆర్ఎస్ పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ కార్యకర్తల సమావేశం ఖమ్మం వెంకటగిరి క్రాస్ రోడ్స్ వద్ద ఉన్న హర్ష కన్వెన్షన్ హాలులో బుధవారం జరిగింది.ఈ కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర హాజరయ్యేందుకు గాను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ లతో కలిసి హెలికాప్టరులో ఖమ్మం బయలుదేరి వెళ్లి సమావేశం అనంతరం తిరిగి హైదరాబాద్ చేరుకున్నారు.ఈ సమావేశంలో ఎంపీ రవిచంద్ర, మాజీ మంత్రి అజయ్ కుమార్, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు,మాజీ మంత్రి రెడ్యానాయక్, మాజీ ఎమ్మెల్యేలు కందాళ ఉపేందర్ రెడ్డి,మెచ్చా నాగేశ్వరరావు,జేడ్పీ మాజీ ఛైర్మన్ లింగాల కమల్ రాజ్, పార్టీ నాయకులు దిండిగల రాజేందర్,బొమ్మెర రాంమూర్తి, ఏనుగుల రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరైన గులాబీ సైనికులు “జై తెలంగాణ జైజై తెలంగాణ“,“వర్ధిల్లాలి వర్ధిల్లాలి కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి“,“జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్“,“రేవంత్ రెడ్డి పోవాలికేసీఆర్ రావాలి“అంటూ నినాదాలిచ్చారు.

# రెవెన్యూ మంత్రి ‘ఇసుక రీచ్’ ప్రకటించవచ్చా !?

## మొదటి పేజీ తరువాయి..

### ఇసుక రీచ్ కి “ఇసి” అనివార్యం : సుప్రీంకోర్ట్

ఏ ప్రాంతంలోనైనా ఇసుక రీచ్‌లకు అధికారిక అనుమతులు ఇవ్వాలంటే ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్(ఇసి) అనివార్యమని సుప్రీంకోర్ట్ చాలా గట్టిగా చెప్పింది. దీపక్ కుమార్ వర్సెస్ స్టేటాఫ్ హర్యానా కేసులో ఎస్ఎల్‌పి నెంబర్స్: (సి)19628,29/2009 లో ఐఎ నెంబర్:12..19 కి సంబంధించిన తీర్పులో 16.01.2012 న పై విషయాన్ని ధృవీకరించారు. స్టేట్ ఎన్విరాన్‌మెంట్ ఇంపాక్ట్ ఎసెస్‌మెంట్ అథారిటీ (ఎస్ఈఐఏఏ) వారి నేతృత్వంలోనే ఇదంతా జరగాలని జస్టిస్ కెఎస్‌పి రాధాకృష్ణన్, జస్టిస్ చంద్రమౌళి, జస్టిస్ ప్రసాద్‌ల త్రిసభ్య ధర్మాసనం స్పష్టం చేసింది. తీర్పు సంగతినలా ఉంచితే.,నిజానికి సస్టయినబుల్ శాండ్ మేనేజ్‌మెంట్ ఎసెస్‌మెంట్ అనేది చాలా ముఖ్యమనే విషయం కొత్తేమీ కాదు. అండర్ సెక్షన్ 3(ఇ) మైన్స్ అండ్ మినరల్ డెవలెప్‌మెంట్ అండ్ రెగ్యులేషన్ ఏక్ట్ 1957 ద్వారా అఫిషియల్ గెజిట్ పబ్లికేషన్ జరిగితీరాలి. పైగా ముల్కలపల్లి వాగు ట్రైబల్ ఏరియాలో ఉన్నది. ఇక్కడి వాగుల్లో క్యాటగిరి 1, క్యాటగిరి 2, క్యాటగిరి 3ల్లో కమర్షియల్ ఎక్స్ ప్లాయిటేషన్ (దోపిడి) చట్ట విరుద్ధం. కేవలం స్థానిక గిరిజన ఇళ్ళ నిర్మాణ అవసరాలను దాటి ఇసుక సేకరణ చేయకూడదు. రాజ్యాంగంలోని 5,6అధికరణల ప్రకారం ఈ నియంత్రణ మొత్తం ఆయా రాష్ట్రాల గవర్నర్ల చేతుల్లో ఉంటుంది. దీనికితోడు పెసా ఏక్ట్ 1996 వంటి ఆటంకాలు ఎలాగూ ఉన్నాయి.

### సీతమ్మసాగర్ కి రూ.53.41 కోట్ల భారీ పెనాలిటీలు

ఇసుక రీచ్‌లకు “ఇసి” క్లియరెన్స్ లేకుండా అనధికారికంగా ఏదేని సాహసం చేస్తే ఎంత అనర్థమో సీతమ్మసాగర్ కి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ విధించిన రూ53.41 కోట్ల పెనాలిటీనే పెద్ద ఉదాహరణ. ఆరోజుల్లో అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ నేరుగా దీన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని మంజూరీలు ఇచ్చారు. తెల్లం నరేష్ అనే ఓ గిరిజనుడు ఎన్‌జిటి చెన్నయ్ బెంచ్‌మీద వేసిన పిటిషన్‌తో కథ అడ్డం తిరిగింది. ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్ తీసుకోకుండానే భారీ ఎత్తున పనులు మొదలెట్టారనేది నరేష్ ఫిర్యాదు. కాగా ఇది నిజమా కాదా విచారించాలని ఎన్‌జిటి కేంద్ర పర్యావరణ విభాగాన్ని ఆదేశించగా.,ఇదంతా వాస్తవమని తేలిన క్రమంలో ఏడాది క్రితమే పైన పేర్కొన్న భారీ జరిమానా విధించింది. ఐతే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అప్పీల్ ప్రక్రియని అనుసరిస్తున్నందున.,ప్రస్తుత పరిస్థితి ఇతిమిద్ధంగా తెలియదు గానీ., ఇంతకీ ఇదంతా ఎందుకు చెప్పాల్సి వస్తున్నదంటే., ముల్కలపల్లి వాగులో ఇసుక సేకరణను రెవెన్యూ మంత్రి వాంఛించారు. ఇది అత్యవసరం కూడా. వందలకోట్ల విలువైన ప్రజాభవనాల నిర్మాణం నిలిచిపోయింది. వ్యవస్థ ఎక్కడికక్కడ స్తభించిపోయింది.

దీంతో శ్రీనివాసరెడ్డి వాంఛ న్యాయ బద్ధమైనదే అయినా., అందుకు చట్టబద్ధత కూడా కావాల్సి ఉంటే కథ మళ్ళీ మొదటికొస్తుంది. మైనర్ మినరల్ విభాగంలోకి వచ్చే ఇసుక విషయంలో ఓ రాష్ట్ర క్యాబినెట్ మంత్రికి శాండ్‌మైనింగ్ ఏరియాల “ప్రకటన”, “ఎలాట్‌మెంట్” లేదా “గ్రాంట్” ఇచ్చే స్థితి ఉండదని చట్టాలు చెబుతున్నాయి. ఐతే ఇదేమీ వ్యాపారం కాదుకదా. పబ్లిక్‌వర్క్స్ కోసమే. ఇలాంటి పరిస్థితుల్లో రెవెన్యూ మంత్రి స్థాయిలో ఏదేని మరో ప్రత్యామ్నాయాన్ని అన్వేషించి ఇసుక సమస్య తీరిస్తే బాగుంటుందని అంతా అభిప్రాయపడుతున్నారు. నిజంగా అలాటి ఏర్పాట్లు జరిగినా.,ముల్కలపల్లి వాగు నుంచి అనుమతులు తెచ్చినా.,భారీ యంత్రాలతో ఇసుక తవ్వకాలు చేయకూడదు. కేవలం మాన్యువల్‌గానే ఉండాలి. మళ్ళీ ఇదొక ఇబ్బంది. ఈ పరిస్థితుల నడుమ మంత్రి స్థాయిలో ఎలాటి నిర్ణయాలు చేస్తారో చూడాలి మరి.

# స్కూల్ బస్సులు ఎంతవరకు సురక్షితం

## మొదటి పేజీ తరువాయి..

నిలబెట్టుకోవడంలో విఫలమవుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కాలం చెల్లిన బస్సులు, ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేని వాహనాలు, పరిమితికి మించి విద్యార్థుల రవాణా, భద్రతా ప్రమాణాల నిర్లక్ష్యం వంటి అంశాలు విద్యార్థుల ప్రాణాలకు ముప్పుగా మారుతున్నాయి.రవాణా ఫీజుల పేరుతో భారీ వసూళ్లుప్రస్తుతం అనేక ప్రైవేటు పాఠశాలలు విద్యార్థుల నుంచి సంవత్సరానికి వేల నుంచి లక్ష రూపాయల వరకు రవాణా ఛార్జీలు వసూలు చేస్తున్నాయి. అయితే వసూలు చేస్తున్న ఫీజులకు అనుగుణంగా సౌకర్యాలు కల్పిస్తున్నాయా అనే ప్రశ్నకు సమాధానం కనిపించడం లేదు. అధిక ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ చాలా చోట్ల పాత బస్సులను నడుపుతూ విద్యార్థుల భద్రతను గాలికొదిలేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.కాలం చెల్లిన బస్సులతో ప్రమాదకర ప్రయాణంఅనేక ప్రాంతాల్లో 10 నుంచి 15 సంవత్సరాలకు పైగా నడుస్తున్న పాత బస్సులను ఇప్పటికీ స్కూల్ రవాణాకు వినియోగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటి వాహనాల్లో బ్రేక్ వ్యవస్థ, టైర్లు, స్టీరింగ్, ఎమర్జెన్సీ ఎగ్జిట్‌లు, అగ్నిమాపక పరికరాలు సరిగా పనిచేయకపోవడం ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉంది. ఫిట్‌నెస్ పరీక్షలు సక్రమంగా నిర్వహించకుండా రోడ్లపైకి వస్తున్న బస్సులు విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయనే ఆందోళన వ్యక్తమవుతోంది. పరిమితికి మించి విద్యార్థుల రవాణాస్కూల్ బస్సుల్లో సీటింగ్ సామర్థ్యాన్ని మించి విద్యార్థులను ఎక్కించడం సాధారణంగా మారిపోయింది. ఒక సీటులో ఇద్దరు కూర్చోవాల్సిన చోట ముగ్గురు, నలుగురు కూర్చోవడం, కొందరు నిల్చునే పరిస్థితి కూడా కనిపిస్తోంది. ఉదయం, సాయంత్రం సమయాల్లో విద్యార్థులను కిక్కిరిసిన పరిస్థితుల్లో తరలించడం వల్ల చిన్న ప్రమాదం జరిగినా పెద్ద విషాదానికి దారితీయవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. సమయం గడిచిపోతుందని డ్రైవర్లు మితిమీరిన వేగంతో ఖమ్మం సిటీలో అతివేగంగా బస్సులను నడుపుతున్నారు. భద్రతా ప్రమాణాలు అమలవుతున్నాయా? సుప్రీంకోర్టు మార్గదర్శకాలు, రవాణా శాఖ నిబంధనల ప్రకారం ప్రతి స్కూల్ బస్సులో సీసీ కెమెరాలు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, అగ్నిమాపక పరికరాలు, అత్యవసర ద్వారాలు, స్పీడ్ గవర్నర్లు, మహిళా అటెండెంట్ వంటి సదుపాయాలు ఉండాలి. డ్రైవర్లకు సరైన అనుభవం, చెల్లుబాటు అయ్యే లైసెన్స్ ఉండాలి. కానీ అనేక బస్సుల్లో ఈ నిబంధనలు కేవలం కాగితాలకే పరిమితమవుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అనుభవం కలిగిన డ్రైవర్లు ఆరోజు రాకుంటే ఆరోజు అనుభవం లేని డ్రైవర్లతో బస్సులను నడుపుతున్నారు.ఆర్టీఏ అధికారుల తనిఖీలు ఎందుకు లేవు?ప్రతి విద్యాసంవత్సరం ప్రారంభంలో స్కూల్ బస్సులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాల్సిన బాధ్యత రోడ్డు రవాణా శాఖ (ఆర్టీఏ) అధికారులపై ఉంది. కానీ అనేక ప్రాంతాల్లో తనిఖీలు నామమాత్రంగా జరుగుతున్నాయనే విమర్శలు ఉన్నాయి. ఫిట్‌నెస్ సర్టిఫికెట్, పర్మిట్, బీమా, డ్రైవర్ అర్హతలు, భద్రతా ప్రమాణాలపై క్షేత్రస్థాయిలో సమగ్ర తనిఖీలు నిర్వహిస్తేనే విద్యార్థుల భద్రతకు భరోసా లభిస్తుంది. తనిఖీలు చేసినట్లు ఆయా తనిఖీలలో వెల్లడైన అంశాలను అధికారులు ఇంతవరకు వెల్లడించకపోవడం పలు అనుమానాలకు తావిస్తున్నాయి. ప్రమాదాలు జరిగిన తర్వాతే స్పందిస్తారా?దేశవ్యాప్తంగా గతంలో జరిగిన పలు స్కూల్ బస్సు ప్రమాదాలు భద్రతా లోపాలను బట్టబయలు చేశాయి. అయితే ప్రమాదాలు జరిగినప్పుడు మాత్రమే అధికారులు, పాఠశాల యాజమాన్యాలు స్పందించడం పరిపాటిగా మారిందనే విమర్శలు ఉన్నాయి. ప్రమాదాలు జరిగే ముందు ముందస్తు చర్యలు తీసుకోవడం ద్వారానే ప్రాణనష్టాలను నివారించవచ్చు.తల్లిదండ్రుల్లో పెరుగుతున్న ఆందోళ పిల్లలను ప్రతిరోజూ స్కూల్ బస్సులో పంపిస్తున్న తల్లిదండ్రుల్లో భయం పెరుగుతోంది. బస్సుల పరిస్థితి, డ్రైవర్ల నిర్లక్ష్యం, అధిక వేగం, రద్దీ రవాణా కారణంగా ఏ సమయంలోనైనా ప్రమాదం జరిగే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రవాణా ఫీజులు పెంచడంలో చూపుతున్న శ్రద్ధను భద్రతా ప్రమాణాల అమలులో కూడా చూపాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.సంయుక్త తనిఖీల అవసరంఆర్టీఏ, పోలీసు, విద్యాశాఖ అధికారులు సంయుక్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించాల్సిన అవసరం ఉంది. ప్రతి స్కూల్ బస్సుకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్, బీమా, డ్రైవర్ అర్హతలు, సీసీ కెమెరాలు, అగ్నిమాపక పరికరాలు, అత్యవసర ద్వారాలు వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలి. నిబంధనలు ఉల్లంఘించే విద్యాసంస్థలపై భారీ జరిమానాలు విధించడంతో పాటు అవసరమైతే వాహనాలను సీజ్ చేయాలి.విద్యార్థుల భద్రతే ప్రధాన లక్ష్యం కావాలివిద్య అనేది వ్యాపారం కాదు, సామాజిక బాధ్యత. విద్యార్థుల ప్రాణ భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదు. వేల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలు అత్యున్నత భద్రతా ప్రమాణాలు పాటించడం వారి కనీస బాధ్యత. అదే సమయంలో ఆర్టీఏ అధికారులు కూడా నిర్లక్ష్యాన్ని వీడి కఠిన చర్యలు చేపట్టాలి. కాలం చెల్లిన బస్సులను వెంటనే రోడ్లపై నుంచి తొలగించి, అన్ని స్కూల్ బస్సులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాల్సిన అవసరం ఉంది. విద్యార్థుల భవిష్యత్తు, వారి ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం, అధికారులు, పాఠశాల యాజమాన్యాలు సమన్వయంతో పనిచేసినప్పుడే తల్లిదండ్రులకు నిజమైన భరోసా లభిస్తుంది.- విద్యార్థుల భద్రత విషయంలో నిరక్ష ్యం ప్రదర్శించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

# అభివృద్ధిపై “వైరా ఎమ్మెల్యే రాందాస్“ స్పెషల్ ఫోకస్

## మొదటి పేజీ తరువాయి..

ఫోకస్ పెట్టారు. ఇందులో భాగంగా ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. సంక్షేమ పథకాల అమలు ఒకవైపు, మరోవైపు పల్లెల్లో మౌలిక వసతుల కల్పన కోసం ఒకడ్బందీ కార్యాచరణ చేపట్టారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకునేందుకు ఆయన నిరంతరం కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగానే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు 11 పనులకు గాను 1 కోటి 70 లక్షలు రూపాయలు మండలానికి మంజూరు కోసం ప్రత్యేక కృషి చేశారు. వీటిలో ప్రధానంగా జూలూరుపాడు పొలిమేర రోడ్డుకు 20 లక్షల రూపాయలు నిధులను మంజూరు చేసి గ్రామస్తులకు ఇచ్చిన హామీని ఎమ్మెల్యే నెరవేర్చారు. ఈ పొలిమేర రోడ్డు ఎర్రచెరువు సమీపం నుంచి ఎర్రగుట్ట వరకు సుమారు నాలుగు కిలోమీటర్ల మేర పొడవున ఉంది. అంతేగాక మండల కేంద్రమైన జూలూరుపాడు, వెంగన్నపాలెం రెండు ప్రధాన గ్రామ పంచాయతీల విభజన రేఖగాను ప్రాధాన్యత సంతరించుకుంది. అయినా ఏళ్ల నాటి నుంచి కూడా పొలిమేర రోడ్డు అభివృద్ధికి నోచుకోకపోవడంతో ప్రజలు నానా అవస్థలు పడ్డారు. ఎట్టకేలకు గత మూడు ఏళ్ల క్రితం అప్పటి ఎమ్మెల్యే రాములు నాయక్ కృషితో కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయం నుంచి గ్రామ సరిహద్దు వరకు సుమారు కిలోమీటరు మేర 60 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం జరిగింది. ఆ తర్వాత నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో కొత్తగా ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన రాందాస్ నాయక్ కూడా పొలిమేర రోడ్డు ప్రాధాన్యతను గుర్తించి అసంపూర్తిగా ఉన్న పొలిమేర రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ మేరకు ఆయన 10 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయటంతో పాటు రెండు నెలల వ్యవధిలోనే సిసి రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయించి ప్రారంభోత్సవం కూడా చేయించారు. అనంతరం మిగిలి ఉన్న 400 మీటర్ల రోడ్డు అభివృద్ధి కోసం ప్రత్యేకంగా 20 లక్షల రూపాయలు మంజూరు చేయించడంతో సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. ఈ సిమెంట్ రోడ్డు నిర్మాణం పూర్తయితే పొలిమేర రోడ్డుకు మహర్దశ లభించడంతోపాటు గ్రామాల పురోభివృద్ధికి దోహదపడుతుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. దీంతోపాటు మాచినేనిపేట గ్రామ పంచాయతీ పరిధిలో వాగొడ్డుతండా వద్ద వాగుపై వంతెన నిర్మాణానికి 30 లక్షలు, పడమట నర్సాపురం, గాంధీనగర్ గ్రామ పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణాలకు 45 లక్షలు, పడమట నరసాపురంలో సీసీ రోడ్డు నిర్మాణాలకు 25 లక్షలు, జూలూరుపాడు, సూరారం, అన్నారుపాడు గ్రామాల్లో సిమెంట్ రోడ్డు నిర్మాణాలు, శంభునిగూడెం, గుండ్లరేవు గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాలకు ప్రహరీల గోడల నిర్మాణానికి మొత్తం 11 పనులకు గాను రూ 1.70 కోట్లు నిధులు మంజూరు అయ్యాయి. ప్రజల సమస్యల పరిష్కారంతోపాటు, అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు ఆయా గ్రామాల ప్రజలు ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతున్నారు.

# భద్రాచలంలో రూ.4.29 లక్షల విలువైన గంజాయి స్వాధీనం

**- వివరాలు వెల్లడించిన డిఎస్పి అరుణ్**

**భద్రాచలం,ప్రభాతవార్త:**

భద్రాచలం పట్టణంలో పోలీసులు బుధవారం భారీగా గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. డీఎస్పీ ఆదేశాల మేరకు భద్రాచలం కూనవరం రోడ్డులోని శ్రీ సుప్రియ (హెచ్‌పీ) పెట్రోల్ బంక్ సమీపంలో పట్టణ ఎస్ఐ పి.శ్యాం ప్రసాద్ తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా వచ్చిన ఒక పల్సర్ మోటార్ సైకిల్‌ను ఆపేందుకు పోలీసులు ప్రయత్నించారు. వెంటనే బైక్ వెనుక కూర్చున్న వ్యక్తి లగేజ్ బ్యాగ్‌తో కిందకు దిగగా, బైక్ నడుపుతున్న వ్యక్తి అక్కడి నుండి వేగంగా పరారయ్యాడు. పోలీసులు పట్టుబడిన వ్యక్తి వద్ద ఉన్న లగేజ్ బ్యాగ్‌ను తనిఖీ చేయగా, అందులో నాలుగు ప్యాకెట్లలో ప్యాక్ చేసి ఉన్న 8.580 కిలోల ఎండు గంజాయి లభ్యమైంది. దీని విలువ సుమారు రూ.4.29 లక్షలు ఉంటుందని పోలీసులు అంచనా వేశారు. పోలీసుల విచారణలో నిందితుడిని భద్రాచలం సుందరయ్య నగర్ కాలనీకి చెందిన పర్సిక నాగేశ్వరరావు అనే 45 సంవత్సరాలు గల వ్యక్తిగా గుర్తించారు. ఈ గంజాయిని ఒడిశా సరిహద్దు ప్రాంతం నుండి తీసుకువచ్చి ఇక్కడ విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నట్లు నిందితుడు అంగీకరించాడు. ఈ కేసులో ప్రధాన నిందితుడు, కొనుగోలుదారు పరారీలో ఉన్నారని, వారి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేసినట్లు పోలీసులు తెలిపారు. పంచుల సమక్షంలో గంజాయిని స్వాధీనం చేసుకుని, భద్రాచలం పట్టణ సబ్




ఇన్స్పెక్టర్ వి. సతీష్ కేసు నమోదు చేయగా, దుమ్ముగూడెం ఇన్స్పెక్టర్ (భద్రాచలం ఇంచార్జ్) వెంకటప్పయ్య నిందితుడిని రిమాండ్ నిమిత్తం జైలుకు తరలించారు. ఈ సందర్భంగా భద్రాచలం డీఎస్పీ మాట్లాడుతూ.. భద్రాచలం పరిసర ప్రాంతాలను గంజాయి రహిత ప్రాంతంగా మార్చేందుకు ప్రత్యేక కార్యాచరణను చేపట్టినట్లు వెల్లడించారు. గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల విక్రయం, రవాణా, నిల్వ గురించిన సమాచారం తెలిసిన ప్రజలు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని, సమాచారం అందించిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని డీఎస్పీ స్పష్టం చేశారు.

# 108 అంబులెన్స్‌లోనే ప్రసవం

**- భద్రాచలం బ్రిడ్జిపై మగబిడ్డకు జన్మ**

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:**

బూర్గంపహాడ్ మండల పరిధిలోని రామాపురం గ్రామానికి చెందిన గర్భిణి తులసమ్మకు 108 అంబులెన్స్‌లోనే సుఖ ప్రసవం జరిగింది. భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో భద్రాచలం బ్రిడ్జిపై ఆమె మగబిడ్డకు జన్మనిచ్చారు. బుదవారం తులసమ్మకు పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108కు కాల్ చేశారు. వెంటనే రామాపురం చేరుకున్న 108 సిబ్బంది ఈఎంటి ఎం. జ్యోతి, పైలెట్ మేకల రామకృష్ణ తులసమ్మను అంబులెన్స్‌లో భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్నారు. అయితే మార్గమధ్యంలో నొప్పులు అధికం కావడంతో భద్రాచలం బ్రిడ్జి పైనే అంబులెన్స్‌ను నిలిపివేశారు. ఈఎంటి జ్యోతి సమయస్ఫూర్తితో వ్యవహరించి అంబులెన్స్‌లోనే కాన్పు చేశారు. తల్లి, బిడ్డ




ఇద్దరూ క్షేమంగా ఉండడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం ఇద్దరినీ భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రస్తుతం తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉన్నారని వైద్యులు తెలిపారు. 108 సిబ్బంది సకాలంలో స్పందించి, ధైర్యంగా కాన్పు చేసిన ఈఎంటి జ్యోతి, పైలెట్ రామకృష్ణలను స్థానికులు, తులసమ్మ కుటుంబ సభ్యులు అభినందించారు.

# పేదలకు అండగా సంక్షేమ పథకాలు

**- కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం**

**సారపాక, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నాయని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాకలోని వాసవి ఫంక్షన్ హాల్‌లో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన లబ్ధిదారులకు సంక్షేమ పథకాల చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా 34 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి ్మ, షాదీ ముబారక్ పథకాల చెక్కులను అందజేశారు. అదేవిధంగా వైద్య ఖర్చుల నిమిత్తం 25 మంది లబ్ధిదారులకు రూ.13 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా



కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే పాయం తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయం చేస్తూ ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో కార్మికుడు మృతి

**- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాపట్ల నుండి కూలి పనులకు వచ్చి మృత్యువాత**

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలంలోని విద్యుత్ స్తంభాలు విద్యుత్ లైన్ నిర్మాణ



పనులు నిమిత్తం కూలీ పనులకు వచ్చి ఒక యువకుడు గుండెపోటుతో బుధవారం మృతి చెందాడు వివరాలు ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాపట్ల జిల్లా తర్లపాలెం మండలం తర్లపాలెం గ్రామానికి చెందిన ఆట్ల బ్రహ్మారెడ్డి (21) అనే యువకుడు గుండెపోటుతో మృతి చెందాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి కొందరు వ్యక్తులు కూలి పనుల నిమిత్తం గుత్తేదారు ద్వారా విద్యుత్ మరమ్మత్తు పనుల నిమిత్తం దుమ్ముగూడెం మండలానికి వచ్చారు ఈ క్రమంలో బుధవారం పర్ణశాల గ్రామ సమీపంలో విద్యుత్ స్తంభాలు వైర్లు మరమ్మత్తులు చేస్తుండగా బ్రహ్మారెడ్డికి చాతిలో అకస్మాత్తుగా నొప్పి రావడంతో ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు దీంతో సహచర వ్యక్తులు అతన్ని దుమ్ముగూడెం పిహెచ్సికి తరలించారు అప్పటికే బ్రహ్మారెడ్డి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు

**- ఇంటికి వెళ్దాం అనుకునే క్రమంలో అందని లోకానికి**

ఈరోజుతో పనులు ముగించుకొని తమ స్వగ్రామం వెళ్దామని అనుకున్నామని ఇంతలోనే అనుకోని సంఘటన జరిగి తన సహచరుడు బ్రహ్మారెడ్డి మృత్యువాత పడడంతో తోటి వ్యక్తులు శోకసముద్రంలో మునిగారు సుమారు నెలరోజులుగా మణుగూరు దుమ్ముగూడెం మండలాల్లో కరెంటు పనుల నిమిత్తం కూలీకి వచ్చామని ఇంతలోనే తమతో సరదాగా ఉండే వ్యక్తి మృతి చెందడం ఎంతో బాధ కలిగించిందని వారు కన్నీరు మున్నీరయ్యారు.




# రామాలయానికి కలర్ ప్రింటర్ వితరణ

**భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త:**



విశాఖపట్నంలోని అక్కయ్యపాలెంకు చెందిన హరీష్ రావు భద్రాచలం సీతారామచంద్ర స్వామి దేవస్థానానికి కలర్ ప్రింటర్‌ను వితరణగా అందజేశారు. బుధవారం భద్రాచలంలో ఉన్న తన స్నేహితులు సాయిబాబా ఆలయ కమిటీ కోశాధికారి గొర్ల వెంకటేశ్వరరావు, సమాజ సేవకుడు కడాలి నాగరాజు ద్వారా ఈ ప్రింటర్‌ను దేవస్థానం ఈవో దామోదరరావుకు అందించారు. దేవస్థాన పరిపాలన కార్యకలాపాలకు ఈ ప్రింటర్ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రావణ్ కుమార్, ఆలయ సూపరింటెండెంట్ లింగాల సాయిబాబా, సి సి అనిల్ కుమార్, ఆలయ భద్రతా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి క్షేత్రంలో ఘనంగా గిరి ప్రదక్షిణ

**- నేత్రపర్వంగా రామయ్య కళ్యాణం**

**భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :**

దక్షి ణ అయోధ్యగా ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం భద్రాచలంలో శ్రీరాముని జన్మ నక్షత్రమైన పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకుని బుధవారం భక్తులు పెద్ద ఎత్తున గిరి ప్రదక్షి ణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ అధికారులు, అర్చకులు మరియు భక్తుల సమక్షంలో ఈ కార్యక్రమం ఎంతో వైభవంగా సాగింది. శ్రీరాముని జన్మ నక్షత్రం రోజున గిరి ప్రదక్షి ణ చేయడం వల్ల భక్తులు తాము కోల్పోయిన ఉన్నతిని, పూర్వ వైభవాన్ని తిరిగి పొందుతారని దేవస్థాన కార్యనిర్వాహణాధికారి కే.దామోదర్ రావు, స్థానాచార్యులు కే. ఈ. స్థల శాయి తెలియజేశారు.

**- నేత్రపర్వంగా రామయ్య కళ్యాణం**

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం నేత్రపర్వంగా సాగింది. అర్చక స్వాములు వేకువ జామునే దేవస్థానానికి చేరుకుని శ్రీస్వామి వారి ఆలయ తలుపులు తెరిచి సుప్రభాత సేవ, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం తంతును నిర్వహించారు. ముందుగా పవిత్ర గౌతమీ నదీ నుండి మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ తీర్థపు బిందెలో జలాలను తీసుకుని వచ్చి శ్రీస్వామి వార్ల మూలవరులకు అభిషేకాన్ని నిర్వహించారు. ప్రత్యేక పూజా కార్యక్ర మాల అనంతరం శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులలో శ్రీస్వామి వారిని ఆవాహనం చేసి భక్తుల జయ జయ ధ్వానాల నడుమ బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు కళ్యాణ తంతు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా అర్చక స్వాములు శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహా సంక ల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు భక్తజనులంతా కళ్ళార్పకుండా చూస్తూ తరలించారు. కళ్యాణంలో పాల్గొన్న వారికి దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.



# గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకే ప్రభుత్వం పెద్దపీట

- బూర్గంపహాడ్‌లో రూ.65 లక్షలతో సిసి రోడ్లు ప్రారంభం
- గ్రావెల్ రోడ్డు పనులకు భూమి పూజ
- పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** బూర్గంపహాడ్ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బూర్గంపహాడ్ గ్రామపంచాయతీ పరిధిలో రూ.65 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్లు ప్రారంభం ,గ్రావెల్ రోడ్డు భూమి పూజ, పలు అభివృద్ధి కార్యక్రమాలు బుధవారం ప్రారంభించారు. అంతకుముందు కాంగ్రెస్ యువజన నేత భజన ప్రసాద్ నేతృత్వంలో ఎమ్మెల్యే పాయంకు భారీ గజమాల వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం గ్రామ ప్రధాన కూడలి నుంచి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ రోడ్డు పనులు పూర్తయితే గ్రామ ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు గ్రామ అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో రహదారులు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయించి దశలవారీగా పనులు పూర్తి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గత పది ఏళ్ల పాలనలో అభివృద్ధి కుంటుపడిందని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో గ్రామాల్లో అభివృద్ధి వేగవంతం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మంద నాగరాజు, లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ భజన సతీష్,ఉపసర్పంచ్ గుండె వెంకన్న, రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ ఆఫీసు బేరర్ యడమకంటి సుధాకర్ రెడ్డి, నియోజకవర్గ బి బ్లాక్ అధ్యక్షులు బర్ల నాగమణి, మాజీ మండల అధ్యక్షులు పూలపల్లి సుధాకర్ రెడ్డి, తహసీల్దార్ కె ఆర్ కె ప్రసాద్, పంచాయతీ రాజ్ డిఈ వెంకటేశ్వర్లు, మండల యూత్ అధ్యక్షులు నిమ్మల హరీష్ యాదవ్, చిప్పరాజు దాసరి సాంబ, ఉపాధ్యక్షులు దుగ్గెంపూడి సుశాంత్ రెడ్డి, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ సాయి, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు, పాల్గొన్నారు.

# నరసాపురం పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన సర్పంచ్

- నరసాపురం పాఠశాలను సందర్శించిన గ్రామ సర్పంచ్,అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్
- ఉచిత పాఠ్యపుస్తకాల, నోట్ పుస్తకాలు పంపిణీ, మధ్యాహ్న భోజన తనిఖీ, విద్యార్థులు వితరణ చేసిన మైక్ సెట్ ప్రారంభం




**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** దుమ్ముగూడెం మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో సూది రెడ్డి నాగిరెడ్డి ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం గ్రామ సర్పంచ్ కుంజా కనకరత్నం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పూజారి రత్నకుమారి పాఠశాలను సందర్శించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బెక్కంటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన ఏర్పాట్లను పరిశీలించటం వంటశాలలో పరిశుభ్రత బియ్యము భద్రత వంటలో ఉపయోగించే వివిధ రకాల వస్తువులను పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు ప్రతి ఏటా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా విద్యార్థులకు ఉచితంగా అందిస్తున్న పాఠ్య పుస్తకములు నోట్ పుస్తకాలను సర్పంచ్ మరియు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ చేతుల మీదుగా అందించారుఇది ఇలా ఉండగా గత సంవత్సరం 10వ తరగతి చదివిన విద్యార్థులందరూ పాఠశాలకు బహుకరించిన మైక్ సెట్ ను వారు ఆవిష్కరించటం జరిగింది గ్రామ సర్పంచ్ కుంజా కనక రత్నం మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణతో అంకిత భావంతో చదువుతూ పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారుఅమ్మఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పూజారి రత్నకుమారి మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు రావాలని ఉపాధ్యాయులు చెప్పిన పాఠ్యాంశాలు శ్రద్ధగా విని ఉత్తమ ఫలితాలు సాధించాలని తెలిపారుఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బెక్కంటి శ్రీనివాసరావు మాట్లాడుతూ పాఠశాలకు మైక్ సెట్ ను బహుకరించిన విద్యార్థులను అభినందిస్తూ గత రెండు సంవత్సరాలుగా పదో తరగతి పరీక్షల్లో 100 శాతం ఫలితాలు సాధిస్తున్నామని ఈ సంవత్సరం కూడా ముందస్తు ప్రణాళికతో ఉత్తమ ఫలితాలు సాధిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన ఇంచార్జ్ పి విజయబాబు టెక్స్ట్ బుక్ ఇంచార్జ్ పి.వి. రమణ టి. రాంజీ సి.హెచ్.అనిల్ కె.వి. వెంకట్రావు ఉపాధ్యాయని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యూరియా అమ్మకాలు ప్రారంభం



**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** దుమ్ముగూడెం మండలంలోని యూరియా అమ్మకాలు బుధవారం ప్రారంభమైనట్లు మండల వ్యవసాయ అధికారి నవీన్ కుమార్ తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన" మీ మే" యాప్ ద్వారా యూరియాను రైతులు ముందుగానే బుక్ చేసుకొని కొనుగోలు చేయవచ్చు అని ఆయన తెలిపారు ఈ సందర్భంగా యూరియా అమ్మకాలను ఆయన ప్రారంభించారు.

# 4 లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి

- ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణను తక్షణమే నిలిపివేయాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



**కొత్తగూడెం , జూన్ 17 ప్రభాతవార్త:** కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ కె సాబీర్ పాషా, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు సింగు నర్సింహా రావు డిమాండ్ చేశారు. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్‌లో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై మండిపడ్డారు. విద్యుత్ సవరణ బిల్లును, న్యూక్లియర్ చట్టాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని స్పష్టం చేశారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పాత పద్ధతిలోనే పునరుద్ధరించాలని కోరారు. 100 శాతం ఫారన్ డిస్ఇన్వెస్ట్‌మెంట్ ఇన్సూరెన్స్ చట్టాలను, వికసిత్ భారత్ శిక్షా అభియాన్ బిల్లును 2025ను పూర్తిగా ఉపసంహరించుకోవాలని హితవు పలికారు. దేశంలో లాభాల్లో నడుస్తున్న ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే ప్రైవేటీకరణ చర్యలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వరంగ సంస్థల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేసి నిరుద్యోగులను ఆదుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో సేవలందిస్తున్న అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, ఎన్‌హెచ్‌ఎం కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, తగిన వేతనాలు చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల రక్షణ, కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఏఐటీయూసీ అనునిత్యం పోరాడాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కంచర్ల జమలయ్య, నరాటి ప్రసాద్, సలిగంటి శ్రీనివాస్, గౌని మని, విజయలక్ష్మి, నేరెళ్ల రమేష్, భూక్యా శ్రీనివాస్, జక్కుల రాములు, మల్లికార్జున్ రావు, నజీర్ అహ్మద్, నిర్మల, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# రైతులు యూరియా కోసం మీమే యాప్ ద్వారా బుకింగ్

- మండల వ్యవసాయ శాఖ అధికారి శంకర్



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** రైతులు తమకు కావాల్సిన యూరియాను ఇంటి నుండే మీమ్మే మొబైల్ యాప్ ద్వారా బుక్ చేసుకోవచ్చని బూర్గంపహాడ్ మండల వ్యవసాయ శాఖ అధికారి శంకర్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. యూరియా కొరకు బుకింగ్ సదుపాయం అందుబాటులో ఉందని పేర్కొన్నారు. మండల రైతులందరూ సొసైటీ కార్యాలయం వద్ద పడిగాపులు కాయకుండా యాప్ ద్వారా ముందుగానే యూరియా బుక్ చేసుకోవాలని కోరారు. బుకింగ్ చేసుకున్న రైతులకు సంబంధిత సొసైటీ కార్యాలయంలో యూరియా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

# బిల్లుల చెల్లింపుల్లో ఆలస్యం చేయొద్దు...

- పూర్తయిన ఇందిరమ్మ గృహాలకు వెంటనే బిల్లులు ఇవ్వాలి
- మొదటి విడతలోని మిగిలిన 199 మందికి ఇళ్లు మంజూరు చేయాలి
- అధికారుల సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**కొత్తగూడెం , జూన్ 17 ప్రభాతవార్త:** ఉమ్మడి కుటుంబాల పెండింగ్ ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు, నిర్మాణం పూర్తిచేసుకున్న ఇండ్ల లబ్ధిదారులకు పెండింగ్ బిల్లులు తక్షణమే క్లియర్ చేసి పేద లబ్ధిదారులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గృహనిర్మాణ శాఖా అధికారులతో ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి కుటుంబాలలో నివసిస్తూ, సొంత ఇల్లు లేని లబ్ధిదారుల పేమెంట్లను సాంకేతిక కారణాలతో నిలిపివేయడం సరికాదన్నారు. గతంలో ఇల్లు ఉండి ప్రస్తుతం అవి శిథిలావస్థకు చేరిన వారిని కూడా ఆదుకోవాలని, 600 చదరపు అడుగుల నిబంధనతో సమ్మతి పత్రాల పేరిట బిల్లులు ఆపవద్దని ఆదేశించారు. జీవనోపాధి కోసం నాలుగు చక్రాల వాహనాలు ఉన్నాయనే కారణంతో దరఖాస్తులను తిరస్కరించడం తగదని, క్షేత్రస్థాయి పరిశీలన నివేదికలు స్పష్టంగా ఉండాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో బేస్, రూఫ్, స్లాబ్ లెవల్ వరకు ఇళ్లు నిర్మించుకుని బిల్లులు రాక ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారికి వెంటనే నిధులు విడుదల చేయాలని స్పష్టం చేశారు. ఇల్లు మంజూరై ఇప్పటివరకు పనులు ప్రారంభించని వారి నుంచి నాట్ విల్లింగ్ లెటర్లు తీసుకోవాలని, మొదటి విడతలో మిగిలిపోయిన 199 మంది పేర్లను త్వరగా మంజూరు చేయాలని అధికారులకు సూచించారు. రెండో విడతకు సంబంధించిన ఇందిరమ్మ ఇండ్ల వివరాల సేకరణ, మంజూరు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కాంగ్రెస్ నాయకులు నాగా సీతారాములు, మేయర్ మూడ్ గణేష్, హౌసింగ్ ఇంచార్జి పిడి సవే రామ్, డీఈ ఖలీల్, తహసీల్దార్ పుల్లయ్య, ఎంపిడిఓలు సుభాషిణి, సుస్మిత, భారతి, ఏఈలు రమేష్ బాబు, దేవిడ్, నసీరుద్దీన్, పుష్ప, లాల్ సాహెబ్, హసిత, బాధిత లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సబ్సిడీపై విత్తనాలు అందించాలి

- నకిలీ విత్తనాలు అరికట్టాలి: ఏఐకేఎంఎస్

**ఆళ్లపల్లి జూన్ 17 ప్రభాతవార్త:** ప్రభుత్వం సబ్సిడీపై విత్తనాలు అందించాలి నకిలీ విత్తనాలను అరికట్టాలని ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షులు పూణెం రంగయ్య కొమరం సత్యనారాయణ మండల కార్యదర్శి బట్టు సురేష్ ఆధ్వర్యంలో వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ కి బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మండలంలో పూర్తిగా ఆదివాసి గిరిజనులే నివసిస్తూ ఉంటారని రెక్కాడితే గాని డొక్కా ఆడనటువంటి పరిస్థితులు ఉన్నాయని గిరిజనులరైతులను కొందరు వ్యాపారస్తులు దళారులు ఆసరా చేసుకొని నకిలీ విత్తనాలను ఇవ్వడం వలన రైతు తీవ్ర నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని రైతులకు ప్రభుత్వం సబ్సిడీపై విత్తనాలను అందించాలని వ్యాపారస్తులు దళారులు విత్తనాలకు ఎరువులకు సంబంధిత బిల్లులు రైతులకు ఇవ్వడం లేదని అధిక ధరలు అమ్ముతున్నారని కొందరు వ్యాపారస్తులకు లైసెన్సులు లేకుండా విత్తనాలు ఎరువులు పంపిణీ చేయడం జరుగుతుందని అలాంటి లైసెన్స్ లేని దుకాణాలపై తక్షణమే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఏఐకేఎంఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నామని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తోట వీరభద్రం గాదేరాజు మేస్ గోపాల్ బతకయ్య పూసం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.




## అల్లూరి సీతారామరాజు నూతన విగ్రహ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలి

**- ఎమ్మెల్యేకు కార్పొరేటర్ జయలక్ష్మి వినతి**



పాల్వంచ టౌన్, జూన్ 17,(ప్రభాతవార్త): పాల్వంచ పట్టణంలోని పలు ప్రాంతాల్లో నెలకొన్న త్రాగునీటి పైపులైన్ లీకేజీలను పరిశీలించేందుకు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా అల్లూరి సెంటర్లో 36వ డివిజన్ కార్పొరేటర్ పైడిపల్లి జయలక్ష్మి మనోహర్ రావు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. రోడ్డు విస్తరణ పనుల సమయంలో తొలగించిన అల్లూరి సీతారామరాజు విగ్రహం స్థానంలో అదే ప్రదేశంలో నూతన విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు అవసరమైన నిధులను మంజూరు చేయాలని ఆమె కోరారు. అలాగే అల్లూరి సెంటర్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు రహదారికి ఇరువైపులా నూతన డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా 36వ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో త్రాగునీటి పైపులైన్ లీకేజీల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, త్రాగునీటి పైపులైన్ లీకేజీలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అలాగే అల్లూరి సీతారామరాజు నూతన విగ్రహ ఏర్పాటు, అల్లూరి సెంటర్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు డ్రైనేజీ నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలను తక్షణమే సిద్ధం చేయాలని కార్పొరేషన్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మేయర్ మూడు గణేష్, డిప్యూటీ మేయర్ లలిత, కార్పొరేటర్లు సుగుణ, నరేష్, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పైడిపల్లి దుర్గామహేష్, పట్టా వీరకుమార్, గుర్రం వెంకటరత్నం, వీరమాచినేని నరేష్, చంద్ర వీరయ్య, కార్పొరేషన్ అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల పరిశీలన



పాల్వంచ టౌన్, జూన్ 17, (ప్రభాతవార్త): పాల్వంచ మండలంలోని జగన్నాథపురం గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వివరాల వెరిఫికేషన్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ (పీడీ) శివరాం పాల్గొని లబ్ధిదారుల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులతో మాట్లాడి ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం గృహ నిర్మాణ పనులను చేపట్టాలని సూచించారు. గృహ నిర్మాణానికి సంబంధించిన అన్ని పత్రాలను సక్రమంగా నిర్వహించుకోవడంతో పాటు పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకోవాలని తెలిపారు. వెరిఫికేషన్ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి షేక్ షబ్నా, మండల హౌసింగ్ ఏఈ జే. పుష్పలత, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, గ్రామ ప్రజలు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వ గృహ నిర్మాణ పథకం అమలులో పారదర్శకత, వేగవంతమైన పురోగతి కోసం ఈ వెరిఫికేషన్ చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

## త్రివేణిలో ఘనంగా విద్యార్థుల పునఃఆగమనోత్సవం






లక్ష్మీదేవిపల్లి, జూన్ 17 (ప్రభాతవార్త): మండలంలోని త్రివేణి పాఠశాల విద్యార్థులు గత విద్యాసంవత్సరం వేసవి సెలవుల అనంతరం నూతన ఉత్సాహంతో, ఆనందంతో పాఠశాలకు తిరిగి వచ్చిన విద్యార్థిని, విద్యార్థులందరికి హృదయపూర్వక స్వాగతం పలుకుతూ నూతన విద్యాసంవత్సరాన్ని ప్రారంభిస్తున్న శుభసందర్భంగా త్రివేణి యాజమాన్యం ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. ఈ స్వాగత కార్యక్రమంలో పిల్లలను ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు స్వాగతం పలుకుతూ పువ్వులు, అక్షింతలతో ఆహ్వానం పలుకుతూ చిన్న చిన్న క్రాఫ్ట్ బహుమతులుగా ఇవ్వడం జరిగింది. ప్రీ ప్రైమరీ, ప్రైమరీ పిల్లలు సెల్ఫీ సెంటర్ వద్ద సెల్ఫీలు ఎంతో ఉత్సాహంతో దిగినారు. ఈ కార్యక్రమంలో భాగంగా డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ మాట్లాడుతూ... విద్యార్థులు ఈ విద్యాసంవత్సరంలో క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకొని మంచి ఫలితాలు సాధించాలని కోరుకుంటున్నామన్నారు. పాఠశాల కేవలం విద్యనని అందించే స్థలం మాత్రమే కాదు, మంచి విలువలు, సంస్కారము, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించే ఆలయం అన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ... ఉపాధ్యాయుల మార్గదర్శకంలో ప్రతి విద్యార్థి తన లక్ష్యాలను సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలని ఆశిస్తూ ఈ కొత్త విద్యాసంవత్సరం అందరికి విజయవంతంగా ఆనందదాయకంగా సాగాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాలల సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్స్ వి.సూర్యనారాయణ మూర్తి, శ్రీనివాస్ సింగ్, నేతాజీ, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, ఫాతిమా పాల్గొని పిల్లలకు శుభాకాంక్షలు తెలిపారు.

## 4 లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి

**- ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణను తక్షణమే నిలిపివేయాలి**

**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

కొత్తగూడెం, జూన్ 17 (ప్రభాతవార్త): కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ కె సాబీర్ పాషా, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు సింగు నర్సింహ రావు డిమాండ్ చేశారు. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్‌లో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై మండిపడ్డారు. విద్యుత్ సవరణ బిల్లును, న్యూక్లియర్ చట్టాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని స్పష్టం చేశారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పాత పద్ధతిలోనే పునరుద్ధరించాలని కోరారు. 100 శాతం ఫారెన్ డిస్ఇన్వెస్ట్‌మెంట్ ఇన్సూరెన్స్ చట్టాలను, వికసిత్ భారత్ శిక్షా అభియాన్ బిల్లును 2025ను పూర్తిగా ఉపసంహరించుకోవాలని హితవు పలికారు. దేశంలో లాభాల్లో నడుస్తున్న ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే ప్రైవేటీకరణ చర్యలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వరంగ సంస్థలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేసి నిరుద్యోగులను ఆదుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో సేవలందిస్తున్న అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, ఎన్‌హెచ్ఎం కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, తగిన వేతనాలు చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల రక్షణ, కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఏఐటీయూసీ అనునిత్యం పోరాడాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కంచర్ల జమలయ్య, నరాటి ప్రసాద్, సలిగంటి శ్రీనివాస్, గొనె మని, విజయలక్ష్మి, నేరెళ్ల రమేష్, భూక్యా శ్రీనివాస్, జక్కుల రాములు, మల్లికార్జున్ రావు, నజీర్ అహ్మద్, నిర్మల, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో రెండవ రోజు టీజీ టెట్ పరీక్షలు

**- జిల్లా కలెక్టర్ అంకిత్**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూన్ 17 (ప్రభాతవార్త): జిల్లాలో టీజీ టెట్ జూన్2026 పరీక్షల రెండవ రోజు పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడినట్లు జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. పాల్వంచ లోని అనూ బోస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో ఉదయం సెషన్‌లో 67 మందికి గాను 45 మంది, మధ్యాహ్నం సెషన్‌లో 145 మందికి గాను 134 మంది అభ్యర్థులు హాజరయ్యారు. పరీక్షా కేంద్రాల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా పరీక్షలను సజావుగా నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. అధికారులు నిరంతరం పర్యవేక్షణ నిర్వహిస్తూ పరీక్షల ప్రశాంత నిర్వహణకు చర్యలు చేపట్టారని ఒక ప్రకటన లో తెలిపారు.

## భద్రతపై అవగాహన పెంపు, సమన్వయంతో పని చేయడం అవసరం




రుద్రంపూర్, జూన్ 17 (ప్రభాతవార్త): సింగరేణి కొత్తగూడెం ఏరియాలో ఆర్.సి.ఓ.ఎ. క్లబ్ లో జరిగిన 20 వ ఏరియా లెవెల్ ట్రైపాటైడ్ సేఫ్టీ రివ్యూ మీటింగ్లో రీజియన్ లో ఉన్న ఏరియాలు కొత్తగూడెం ఏరియా, కార్పొరేట్, సత్తుపల్లి ఏరియా, ఇల్లందు ఏరియాలతో ఏర్పాటుచేసిన ఈ యొక్క కార్యక్రమంలో మైనింగ్ ఇన్స్పెక్టర్లు, సింగరేణి సంస్థ డైరెక్టర్లు, మూడు ఏరియాల జనరల్ మేనేజర్లు, మూడు ఏరియాలలోని మైన్సు ఓపెన్ కాస్ట్, డిపార్ట్మెంట్ల హెచ్.ఓ.డి.లు, ఐఎన్టీయూసీ, ఏఐటీయూసీ యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ మాట్లాడుతూ... భద్రతా ప్రమాణాల అమలు, కార్మికుల సంక్షేమం, పనిస్థలాల్లో ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. భద్రతపై అవగాహన పెంపు, సమన్వయంతో పని చేయడం అవసరమని అభిప్రాయపడ్డారు. కార్మికుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కొత్తగా ఏర్పడ్డ ఏరియా వర్క్ షాప్ పంపు సెక్షన్, మిషన్ షాప్ సెక్షన్, ఎలక్ట్రికల్ ఇండోర్ ల యందు ఈ.ఓ.టి. ఏర్పాటు చేయాలని, అలాగే రామవరం నుండి గౌతమ్ పూర్ వరకు ఏరియా పెద్దది అయినందున ఎలక్ట్రికల్ ఏరియల్ టవర్ వ్యాగన్ కొత్తది ఏర్పాటు చేయాలి, ఒక ఫోర్క్ లిఫ్టర్ ఏర్పాటు చేయాలి, లేటెస్ట్ మోడల్ స్లింగ్స్ కొత్త ట్రైవు ఏర్పాటు చేయాలి, అలాగే మైన్ లాభనస్థలాలతో సంబంధం లేకుండా సేఫ్టీ వస్తువులపై అమోంట్ పెంచే విధంగా చూడాలి, సెల్ఫ్ రెస్క్యూ తోపాటు గ్యాస్, చెకింగ్ చేసేటప్పుడు గ్లాసు ఉండే విధంగా, సేఫ్టీ లైట్ కూడా ఏర్పాటు చేయాలన్నారు. ఐ.ఈ.డి, నామ్స్ అంటే ఏమిటి, ప్రతి మైన్స్, ఓపెన్ కాస్ట్, డిపార్ట్మెంట్లలో మ్యాన్ పవర్ తోపాటు సూపర్వైజర్స్, మైనింగ్ స్టాఫ్, టెక్నీషియన్స్, ఫోర్ మెన్స్ లేక ఇబ్బంది పడుతున్నారు, ఏ లెక్క ప్రకారంగా మ్యాన్ పవర్ తగ్గిస్తున్నారు దీని విధివిధానాలు తెలియజేయాలి, అలాగే ప్రతి మైన్ ఓపెన్ కాస్ట్ మరియు డిపార్ట్మెంట్లలో మ్యాన్ పవర్ అన్ని కేటగిరీలు పెంచే విధంగా చూడాలి, పీ.వీ.కే, మైన్స్ నుండి బోర్ హోల్స్ రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి దానికి తారు రోడ్డు ఉంది మిగతా మూడు బోర్ హోల్స్ అర కిలో మీటర్ల దూరంలో ఉన్నవి మొత్తం మూడున్నర కిలోమీటర్లు, అర కిలోమీటర్ దూరంలో ఉన్న బోర్ హోల్స్ కి రోడ్డు సదుపాయం లేక జంతువులు, విష పాములు సంచరించుచున్నవి దారి లేక ఇబ్బందికరంగా ఉంది, ఫారెస్ట్ వాళ్ల కూడా దారి ఇవ్వకపోవడంతో వర్షాకాలం వచ్చినప్పుడు ఉద్యోగులు అక్కడే రెండు మూడు రోజులు ఉండాల్సి వస్తుంది, కావున దారి పక్కన సేఫ్టీ తో పాటు ఫెన్సింగ్ మరియు వెహికల్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది, మెడికల్ సంబంధించిన ఎన్నో ఎన్ ప్యానల్ హాస్పిటల్స్ ఉన్నవి వాటిలో హైదరాబాద్ వెళ్తే సరైన వైద్యం అందటం లేదు, సరైన మిషనరీ ఉండటం లేదు, కాబట్టి ఒకసారి ఎంక్వయిరీ చేసి ఏమేమి హాస్పిటల్లో ఉండాలా ఏమేమి తీసెయ్యాలా అనేది యూనియన్ ప్రతినిధులతో పాటు యాజమాన్యము కలిసి ఒక కమిటీ ఏర్పాటు చేయాలన్నారు.

## నిబద్ధతగల కమ్యూనిస్టు ప్రభాకర్...

**- పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి...**

**- తుది శ్వాస వరకు ఎర్రజెండా నీడలో బ్రతికిన నిస్వార్థ నాయకుడు...**

**- ప్రభాకర్ ప్రథమ వర్ధంతి సభలో భాగం...**

**చింతకాని ప్రభాతవార్త జూన్ 17:**




బ్రతికినంతకాలం ఎత్తిన ఎర్రజెండాను దించకుండా చేతపట్టిన పెరిక ప్రభాకర్ నిబద్ధతగల కమ్యునిస్టు గా బ్రతికాడని సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు అన్నారు...నేరద గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకులు పెరిక ప్రభాకర్ ప్రథమ వర్ధంతి స మంగళవారం శాఖ కార్యాదర్శి షేక్ దస్తగిరి అధ్యక్షతన జరిగింది ఈ సభలో భాగం




హేమంతరావు మాట్లాడుతూ నేరద అభివృద్ధితో ప్రభాకర్ పాత్ర ఎనలేనిదన్నారు. నిత్యం ప్రజాసమస్యలే ఎజెండాగా పనిచేసేవాడన్నారు. ఈ ప్రాంతంతో కమ్యూనిస్టు ఉద్యమం బలపడడానికి ప్రభాకర్ పాత్ర ఎనలేనిదన్నారు దూసరి కుటుంబానికి ప్రధాన అనుచరుడిగా ఉంటూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి చురుగ్గా తీసుకెళ్ళేవాడన్నారు గ్రామంలో పార్టీ బలోపేతానికి ఆయన చేసిన కృషి వర్ణించలేనిదన్నారు పార్టీ గ్రామశాఖ కార్యదర్శిగా మండల కార్యవర్గ సభ్యుడిగా, వ్యవసాయ కార్మికసంఘం మండల అధ్యక్షుడిగా జనసేవాదళ సభ్యుడిగా పార్టీ ఎదుగుదలకు చేసిన కృషి మరువలేనిదన్నారు తుది శ్వాస వరకు సేవలు అందించి నిస్వార్థ నాయకుడిగా పేరుందిన ఘనతప్రభాకర్ కు దక్కుతుంది అన్న ఆయన కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి దండి సురేష్, జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గసభ్యులు పావులూరి మల్లిఖార్జునరావు పార్టీ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు నాయకులు గోగుల ఆది, గునుగుంట్ల వెంకన్న, మాట్టా రవి, మహేష్, వీరయ్య, ప్రభాకర్, వెంకన్న, ఆంతోని, పార్టీ శ్రేణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సర్కార్ పాఠశాలలో నాణ్యమైన విద్య దొరుకుతుంది....

**- చింతకాని హైస్కూల్లో పాఠ్యపుస్తకాల పంపిణీ..**

**చింతకాని ప్రభాతవార్త:** సర్కార్ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని సర్పంచ్ కిలారి మనోహర్ తెలిపారు మండల కేంద్రంలో ఉన్న ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ కిలారు మనోహర్ బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలోనే చదవాలని...ప్రభుత్వ అందిస్తున్న ఉచిత విద్యను అందుకోవాలని పాఠశాలలో అనుభవజ్ఞులు కలిగిన ఉపాధ్యాయులు ఉంటారని విద్యార్థులకు సూచనలు చేశారు. ప్రతి ఒక్క విద్యార్థి చదువులోనే కాకుండా ఆటల్లో కూడా ప్రతిభ కనబరచాలని



విద్యార్థులకు సూచనలు చేశారు. అనంతరం పాఠశాలలో ఉన్న అవసరాల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వార్డు మెంబర్లు కిలారు బాబురావు, రహీమ్ తుల్లా, కోలా నాగేశ్వరావు, నారపోగు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు సమన్వయంతో పని చేయాలి...

**- పల్స్ పోలియో.. స్టాప్ డయేరియ విజయవంతం చేయాలి..**

**- టాస్క్ ఫోర్స్ సమావేశంలో అధికారులు సమీక్ష**

**చింతకాని ప్రభాతవార్త జూన్ 17:**

పల్లెల్లో సమన్వయంతో పనిచేయటం వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉంటాయని టాస్క్ ఫోర్స్ సమావేశంలో తీర్మానించారు చింతకాని వైద్యాధికారి డాక్టర్ ఆల్తాఫ్ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయంలో మండల టాస్క్‌ఫోర్స్ సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ఎంపీడీఓ సీహెచ్ శ్రీనివాసరావు, తహసీల్దార్ జె. బాబ్జీ ప్రసాద్ హాజరై ఆరోగ్య కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంలో జూన్ 28, 29, 30 తేదీలలో నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమంపై విస్తృతంగా చర్చించారు మండలంలో 0 నుంచి 5 సంవత్సరాల లోపు ఉన్న 2,831 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు అధికారులు తెలిపారు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారుఅలాగే జూన్ 16 నుంచి జూలై 31 వరకు నిర్వహించనున్న స్టాప్ డయేరియా కార్యక్రమం అమలుపై చర్చించారు గ్రామాల్లో పారిశుద్ధంపై ప్రత్యేక దృష్టి సారించి, తాగునీటి పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించాలని



నిర్ణయించారు. జూలై 27న నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం (నేషనల్ డీ వార్మింగ్ డే ) కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అవసరమైన చర్యలపై చర్చించారు అదేవిధంగా ప్రతి మంగళవారం, శుక్రవారం నిర్వహించే డ్రై డే కార్యక్రమం కింద పాఠశాలలు, హాస్టళ్లను సందర్శించి దోమల నివారణ చర్యలను పర్యవేక్షి ంచాలని సూచించారుగ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి, డెంగీతో పాటు ఇతర సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారుఈ సమావేశంలో ఎంఈఓ ఎస్. రామారావు, ఎంపీఓ పర్వీన్ ఖైసర్, ఏపీఎం నాగపుల్లారావు, ఐసీడీఎస్, ఆరోగ్య శాఖ సూపర్‌వైజర్లు ఇస్మాయిల్, జ్యోతిలక్ష్మి ్, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో సీఎం సభా స్థల పరిశీలినా...

**చింతకాని ప్రభాతవార్త జూన్ 17 :**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 26న చింతకాని మండలము పర్యటన ఉండటంతో బహిరంగ సభ ఏర్పాట్లలకు కావలసిన సభా స్థలాన్ని అధికారులు కాంగ్రెస్ శ్రేణులు లచ్చగూడెం, జగన్నాధపురం,రామకృష్ణాపురం, గ్రామాలలో పరిశీలించారు. సభ విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు, వేదిక నిర్మాణం, పార్కింగ్ సౌకర్యాలు, తాగునీరు, భద్రతా చర్యలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సభకు భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.సభా స్థల



పరిశీలన కార్యక్రమంలో.. తాసిల్దారు బాబ్జి ప్రసాద్, ఎంపీడీవో సుంచు శ్రీనివాసరావు, ఎస్సై నరేష్ ఏ ఏం సి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కన్నెబోయిన గోపి నాయకులు కూరపాటి కిషోర్ , బందెల నాగార్జున కొప్పుల గోవిందరావు గొడుగు రమేష్ వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.




## అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్‌గా నమోదయ్యేలా చూడాలి

**- పార్టీ బిఎల్ఏలు అప్రమత్తంగా ఉండాలి**

**- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు**

**మధిర జూన్ 17 ప్రభాతవార్త :**



అర్హులైన ప్రతి ఒక్క ఓటరును నమోదు చేయడంతో పాటు సార్ ప్రక్రియ కొనసాగుతున్న క్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు స్థానిక బిఎల్ఏలు అప్రమత్తంగా ఉండాలనిటీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను వాసుబాబు పార్టీ శ్రేణులను కోరారు. బుధవారం మధిర మండల పరిధిలోని దెందుకూరు శివారు శ్రీరస్తు కళ్యాణ మండపంలో కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ప్రతినిధిగా హాజరైన శ్రీను వాసు బాబు మాట్లాడుతూ, ఎన్నికల సంఘం ఇచ్చిన నిబంధనల మేరకు క్షేత్రస్థాయిలో ఓటర్ల నమోదు ప్రక్రియ సవరణలు తొలగింపులు నూతన ఓటర్ల నమోదు తదితర అంశాలకు సంబంధించి పూర్తి అప్రమత్తంగా ఉండాలని ప్రతి ఒక్క బి ఎల్ ఏ లు అవగాహన కలిగి ఉండాలని ఆయన కోరారు. ఓటర్ జాబితా నుండి తొలగింపులకు గురైతే తిరిగి నమోదు చేయించడం కష్టతరంగా మారుతుందని ఈ విషయాన్ని పరిగణలో తీసుకుని అవసరమైన ధ్రువీకరణ పత్రాలను అందజేసి సర్ ప్రక్రియ పారదర్శకంగా కొనసాగే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు.ప్రజాస్వామ్య పరిరక్షణకు, పార్టీ విస్తరణకు తోడ్పడాలని తెలిపారు.ఈ శిక్షణ శిబిరంలో మధిర పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు , పారుపల్లి విజయ్ కుమార్ , జిల్లా నాయకులు కర్నాటి రామారావు,చిట్టిబాబు ఏఎంసీ చైర్మన్ బందారు నరసింహారావు కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఎల్ఏలు పాల్గొన్నారు.

## ఇంటి వద్ద నుంచే యూరియా బుకింగ్‌కు అవకాశం ..

**- ఫెర్టిలైజర్ యాప్ ప్రారంభించిన ప్రభుత్వం..**

**- రైతులు సద్వినియోగం చేసుకోవాలి : వ్యవసాయ అధికారి అరుణ్ బాబు**

**ముల్కలపల్లి, జూన్ 17 ప్రభాతవార్త :** యూరియా కోసం రైతులు గంటల తరబడి క్యూ లైన్లలో వేచి ఉండాల్సిన అవసరం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ఫెర్టిలైజర్ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ యాప్ ద్వారా రైతులు తమ ఇంటి వద్ద నుంచే పంట సాగు విస్తీర్ణం ఆధారంగా యూరియాను బుక్ చేసుకునే అవకాశం కల్పించినట్లు ములకలపల్లి మండల వ్యవసాయ అధికారి బి. అరుణ్ బాబు తెలిపారు.బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, రైతులు తమకు సమీపంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ప్రైవేట్ డీలర్లు, రైతు వేదికల్లో అందుబాటులో ఉన్న యూరియా నిల్వల వివరాలను యాప్ ద్వారా తెలుసుకుని ముందస్తుగా బుకింగ్ చేసుకోవచ్చన్నారు. ప్రస్తుతం ములకలపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు.రైతులు గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఫెర్టిలైజర్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, పట్టాదార్ పాస్ పుస్తకానికి అనుసంధానమైన మొబైల్ నంబర్‌తో నమోదు చేసుకోవాలని సూచించారు. అనంతరం సాగు చేస్తున్న పంట వివరాలను నమోదు చేసి అవసరమైన యూరియాను బుక్ చేసుకోవచ్చన్నారు.యాప్‌లో మొబైల్ నంబర్ నమోదు కాకపోతే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ)ను సంప్రదించి వివరాలు నమోదు చేయించుకోవాలని రైతులకు సూచించారు. డిజిటల్ సేవలను సద్వినియోగం చేసుకుని ఎరువుల కోసం క్యూ లైన్లలో నిలబడే ఇబ్బందులను నివారించుకోవాలని మండల వ్యవసాయ అధికారి అరుణ్ బాబు కోరారు.

# విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి

**సుజాతనగర్ జోన్ 17 ప్రభాతవార్త:**

వేసవి సెలవుల తర్వాత బడి గంట మోగడంతో, ఆయా గ్రామాల్లోని మండల ప్రాథమిక పరిషత్ పాఠశాల సరికొత్త ఉత్సాహంతో ఊపిరి పోసుకున్నాయి. కొత్త తరగతుల్లోకి అడుగుపెడుతున్న విద్యార్థుల కళ్లలో సరికొత్త ఆశలు, చదువుకోవాలనే తపన స్పష్టంగా కనిపిస్తున్నాయి. కొత్తగూడెం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో విద్యాసంవత్సరం ప్రారంభ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా 21వ డివిజన్ పరిధిలోని దేగలమడుగు, నాయకులగూడెం, గొల్లగూడెం గ్రామాల్లో ఉన్న మండల ప్రాథమిక పరిషత్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక డివిజన్ కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి సాయికుమార్ తన స్వహస్తాలతో విద్యార్థులకు కొత్త పాఠ్యపుస్తకాలను అందజేశారు. కొత్త పుస్తకాలు అందుకున్న విద్యార్థుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రావణి సాయికుమార్ గారు మాట్లాడుతూ...ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని వసతులు కల్పించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నాం. విద్యార్థులంతా క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై, ఈ పుస్తకాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి. డివిజన్ పరిధిలోని పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి నా వంతు పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రజాప్రతినిధుల చొరవతో విద్యాసంవత్సరం ఆరంభంలోనే పుస్తకాలు అందడం పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ కార్పొరేటర్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, స్థానిక నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో ఘనాపాటి.. ఈ "కూరపాటి"....

**- ప్రజాసేవకే పరిమితమైన కూరపాటి దంపతులు...**

**- ప్రజల మన్ననలు అందుకుంటున్న కార్పొరేటర్**

**- ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చేందుకు నిరంతర కృషి**

**- కార్పొరేషన్ లో 14వ డివిజన్ ను ముందుంచేందుకు ప్రయత్నం**

**కొత్తగూడెం, జూన్ 17 ప్రభాతవార్త:**



14వ డివిజన్లో ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యేతో కార్పొరేటర్ దంపతులు



కూరపాటి సుధాకర్ రాజు విజయలక్ష్మి ్మ దంపతులు

వారి జీవితం ప్రజాసేవకే అంకితం.. ఎలాంటి లాభాపేక్ష లేకుండా నిస్వార్థంగా ప్రజాసేవ చేస్తూ అందరి మన్ననలు అందుకుంటున్నారు ఈ ..కూరపాటి.. దంపతులు. ఎవరైనా సరే గెలిచిన తర్వాత తాము ఎన్నికల సమయంలో చేసిన ఖర్చు మొత్తం వడ్డీతో సహా రాబట్టేలా చూస్తే ఇక్కడ మాత్రం అందుకు విరుద్ధంగా అసలు ప్రజలకు ఏ విధంగా మంచి చేయాలి డివిజన్ అభివృద్ధికి నిధులు ఎలా రాబట్టాలి ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఎలా నెరవేర్చాలని అని నిరంతరం పరితపిస్తూ అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తున్నారు. కార్పొరేషన్ లోనే 14వ డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి నెంబర్ వన్ స్థలంలో నిలబెట్టేందుకు ఆవిరళ కృషి చేస్తున్న ఈ కూరపాటి.. అభివృద్ధిలో ఘనాపాటి అంటూ అందరి మన్ననుల అందుకుంటున్నారు.

**- రాజకీయ ప్రస్థానం..**

తన తండ్రి కూరపాటి వెంకటరాజు, తల్లి రాజ్యలక్ష్మి ్మ దంపతులకు ఐదుగురు సంతనం. వారిలో నాలుగో సంతానం కూరపాటి సుధాకర్. 1998 నుండి వెంకటరాజు రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ ఉండేవారు. రామవరం సుభాష్ చంద్రబోస్ నగర్ ఏర్పాటుకు తన తండ్రి కీలకంగా పనిచేశారని, తన తండ్రి సింగరేణిలో ఉద్యోగం చేస్తూనే రాజకీయాల్లో కూడా రాణించే వారిని, ఆ తర్వాత 2014లో తన భార్య విజయలక్ష్మి ్మ వార్డ్ కౌన్సిలర్ గా గెలుపొందారని, తమ తండ్రి నుంచి రాజకీయమంటే ఏంటో తెలుసుకున్నానని, 2014 నుండి తమ దంపతుల రాజకీయ ప్రస్థానం మొదలైందని పేర్కొన్నారు.



ఎమ్మెల్యేతో మాజీ కౌన్సిలర్ కురపాటి విజయలక్ష్మి

**- ప్రజాసేవ కోసమే కూరపాటి దంపతులు..**

ప్రజాసేవ కోసమే తాము నిరంతరం పరితపిస్తున్నామని మరోసారి నిరూపిస్తున్నారు కూరపాటి దంపతులు. కొత్తగూడెం కార్పొరేషన్ లో ఏర్పాటు కాకముందు మున్సిపాలిటీగా ఉన్న సమయంలో రామవరం ఎస్సీబీ నగర్ వార్డు నుండి పోటీచేసి అగంట మెజారిటీతో కూరపాటి విజయలక్ష్మి ్మ విజయకేతనం ఎగురవేశారు. ఆమె వార్డు కౌన్సిలర్ గా ఉన్న సమయంలో ప్రజలకు ఎన్నో రకాల అభివృద్ధి పనులను చేశారు వార్డు అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారు ప్రస్తుతం కొత్తగూడెం కార్పొరేషన్ గా ఏర్పడడంతో రిజర్వేషన్ల ప్రకారం 14వ డివిజన్ నుండి ఆమె భర్త పూరపాటి సుధాకర్ రాజు బరిలో నిలిచారు. గతంలో కౌన్సిలర్ గా విజయలక్ష్మి ్మ ఉన్న సమయంలో వార్డు అభివృద్ధి కోసం వారు చేసిన అన్ని పనులను చూసిన ఓటర్లు మరల వారికే పట్టం కట్టారు. కూరపాటి దంపతులు అంటే అభివృద్ధికి కేరాఫ్ల మారారని ప్రజలు భావించి ఘనవిజయాన్ని చేకూర్చారు. రెండోసారి కూడా ప్రజల మన్ననలు అందుకొని విజయం సాధించడం అంటే గతంలో వారు ఏ మేరకు అభివృద్ధి చేశారో ఇట్టే అర్థమవుతుందని స్థానికులు చెప్పుకుంటున్నారు.

**- ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చేందుకు నిరంతర కృషి..**

ఎన్నికల సమయంలో గెలుపు కోసం చాలామంది అలవి కానీ హామీలు ఇచ్చి తీరా గెలిచిన తర్వాత ముఖం చాటేయడం చాలా చోట్ల చూస్తూనే ఉన్నాం. అయితే కార్పొరేషన్ పరిధిలోని 14వ డివిజన్లో కార్పొరేటర్ గా విజయం సాధించిన కూరపాటి సుధాకర్ రాజు ఎన్నికల సమయంలో తాను ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు నిరంతరం కృషి చేస్తున్నారు. డివిజన్ అభివృద్ధితోపాటు ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు డ్రైనేజీ సమస్య ప్రధానంగా ఎస్సీబీ నగర్ లో లోతటి ప్రాంతాల్లో వర్షపు నీరు చేరకుండా ఉండేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు ప్రజలు తనపై ఏ నమ్మకంతో గెలిపించారు ఆ నమ్మకాన్ని కాపాడుకుంటానని తన శక్తి వచ్చిన లేకుండా డివిజన్ అభ్యర్థితో పాటు ప్రజలకు అవసరమైన పనులు చేసి తాను చెప్పిన మాటను నిలబెట్టుకుంటానని కార్పొరేటర్ వెల్లడిస్తున్నారు. ఒకసారి ఇచ్చిన మాటను నిలబెట్టుకోకపోతే రెండోసారి ప్రజలు నమ్మే ప్రసక్తి లేదని అందుకే తన భార్య కౌన్సిలర్ గా ఉన్న సమయంలో తాము చేసిన అభివృద్ధిని చూసి ఈసారి తలను కార్పొరేటర్ గా ప్రజలకు గెలిపించాలని వారి నమ్మకాన్ని ఎప్పటికీ కాపాడుకుంటానని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**- అభివృద్ధి విషయంలో తగ్గేదేలే అంటున్న "రాజు"..**

తన డివిజన్ అభివృద్ధి కోసం ఎంత కష్టమైనా భరిస్తానని అభివృద్ధిలో తాను తగ్గేదే లేదని కార్పొరేటర్ కూరపాటి సుధాకర్ రాజు స్పష్టం చేస్తున్నారు. డివిజన్ పరిధిలో ప్రజల అవసరాలను తెలుసుకొని ఎప్పటికప్పుడు మౌలిక వసతులు కల్పించడంతోపాటు ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్న సమస్యల పరిష్కారానికి ధనవంతు కృషి చేస్తానని అధిక నిధులను రాబట్టి డివిజన్ ను కార్పొరేషన్ లో ప్రథమ స్థానంలో ఉంచేందుకు సర్వశక్తుల పాటుపడతానని అన్నారు. సేవే లక్ష ్యం... సేవే తమ ధ్యేయం ప్రజాసేవకే తాము అంకితం అని నిరూపిస్తున్నారు ఈ కూరపాటి దంపతులు.




డివిజన్లో పారిశుద్ధ్య పనులను దగ్గర నుండి పర్యవేక్షి స్తున్న




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## "సర్" ప్రత్యేక సమగ్ర సర్వే సదస్సు...

**- పాల్గొన్న డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల**

**పాల్వంచ టౌన్, జూన్ 17 ప్రభాతవార్త:**



పాల్వంచ మండలంలోని బూత్ లెవల్ ఏజెంట్స్ లకు సర్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రత్యేక సమగ్ర సర్వే సదస్సు కార్యక్రమంలో పాల్వంచ సొసైటీ అధ్యక్షులు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. పాల్వంచ పాత ఆర్.డి.ఓ. సమావేశ మందిరంలో పాల్వంచ తహసిల్దార్ దారా ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సదస్సులో అన్ని పార్టీల బిఎల్ఏ లు, బీఎల్ఓ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటును నమోదు చేయించు కోవాలన్నారు. 2002 సంవత్సరంలో ఎస్. ఐ. ఆర్. ప్రక్రియ జరిగిందని ఆ జాబితా ప్రకారం మ్యాపింగ్ చేపట్టి అనర్హులను తొలగిస్తారన్నారు. ప్రతి బీఎల్ఏ కూడా బీఎల్ఓ లతో పాటు ఇంటింటికి తిరిగి ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు జరగకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా చూడాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, బీఎల్ఓ లు అన్ని పార్టీల బీఎల్ఏ లు, కాంగ్రెస్ నాయకులు ఎర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న గౌడ్, గంగిరెడ్డి భువన సురేందర్ రెడ్డి, వై వెంకటేశ్వరరావు, బూసి శ్రీను, గంధం నరసింహారావు, ఆదెపు వెంకటరామయ్య, అజ్మీర రమేష్ పాల్గొన్నారు.

## ముగిసిన రెండు రోజుల ఏఐ అండ్ డిజిటల్ లెర్నింగ్ శిక్షణ

**పాల్వంచ టౌన్, జూన్ 17, ప్రభాతవార్త:**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్), పాల్వంచలోని డా. బి.ఆర్. అంబేద్కర్ సెమినార్ హాల్లో "అన్నఅక్క మెంటార్షిప్" కార్యక్రమానికి అనుబంధంగా నిర్వహించిన రెండు రోజుల "టీచింగ్ ఇంటర్న్షిప్ ఆన్ ఏఐ డిజిటల్ లెర్నింగ్" శిక్షణా కార్యక్రమం బుధవారం విజయవంతంగా ముగిసింది. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పోలారపు పద్మ అధ్యక్షతన జరిగిన ముగింపు కార్యక్రమంలో విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించుకుని, వాటిని తమ విద్యా మరియు భవిష్యత్ వృత్తి జీవితాల్లో సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. జూన్ 16,17 తేదీలలో నిర్వహించిన ఈ శిక్షణలో డిగ్రీ మూడవ సంవత్సరం ఐదవ సెమిస్టర్ విద్యార్థులకు తప్పనిసరి క్రెడిట్ కోర్సులో భాగంగా ఏఐ మరియు డిజిటల్ లెర్నింగ్ అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. రెండు రోజులపాటు శిక్షణ అందించిన పాల్వంచ కేఎల్ఆర్ ఇంజినీరింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ జి.ప్రియాంకను ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి నోడల్ అధికారులుగా డాక్టర్ ఎస్.కె. నియాజ్ పర్వీన్, పొట్లపువ్వు శ్రీనివాసరావు, కోటగిరి రాంబాబు వ్యవహరించారు. కార్యక్రమంలో డాక్టర్ బి.కొండలరావు, డాక్టర్ కామేశ్వరరావు, డి.రమేష్, డాక్టర్ టి.అరుణకుమారి, పారెల్లి శ్రీనివాస్, డాక్టర్ శెట్టి స్వరూపరాణి, డాక్టర్ ఎన్. శ్రీదేవి, దీపిక, వకుళ, బుద్దె రమేష్, బాబ్జీ, డి.రాజ్కుమార్, ఇ.శ్రీను తదితర అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# నిర్దేశిత సమయంలో టిజి ఐపాస్ దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్
- టిజి ఐపాస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించిన జిల్లా కలెక్టర్





ఖమ్మం జూన్ 17, ప్రభాతవార్త:
జిల్లాలో పరిశ్రమలు స్థాపించి యువతకు ఉపాధి కల్పించేందుకు టిజిఐపాస్ క్రింద వచ్చిన దరఖాస్తులను నిర్దేశిత సమయంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అధికారులతో టిజిఐపాస్ కమిటీ సమావేశం నిర్వహించి పరిశ్రమల స్థాపన, టిజి ఐపాస్ అనుమతులు, టి ప్రైడ్ పై పథకం అమలుపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో టీజీ ఐపాస్ విధానం అమలవుతున్న తీరును ఆరా తీశారు. జిల్లాలో పరిశ్రమల అనుమతుల దరఖాస్తులను సకాలంలో జారీ చేయాలని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. జిల్లాలో నూతన పరిశ్రమల స్థాపనకు సంబంధించి వివిధ శాఖల అనుమతులకు వేచియున్న ప్రతిపాదనల సమస్యలపై సమీక్షించారు. పెండింగ్ లో ఉన్న ప్రతిపాదనలు సైతం తక్షణమే సమీక్షించి నిర్ణయం తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో టీ ప్రైడ్ పథకం క్రింద నూతనంగా ఏర్పాటు చేసిన 12 ఎస్సీ, 13ఎస్టీ యూనిట్లకు ఒక కోటి 35 లక్షల 31 వేల 146 రూపాయల పెట్టుబడి సబ్సిడీని మంజూరు చేయడం జరిగిందన్నారు. పావలా వడ్డీ క్రింద ఒక ఎస్టీ యూనిట్ కు 46 వేల 374 రూపాయల సబ్సిడీ అందించామన్నారు. పరిశ్రమల శాఖ సంక్షేమ శాఖల సమన్వయంతో పథకాలు అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జి.ఎం. పరిశ్రమల శాఖ ప్రవీణ్ కుమార్ , లీడ్ బ్యాంకు మేనేజర్ రవి ప్రసాద్, ఆర్టీవో శ్రీనివాస రావు, ఇడి ఎస్సి కార్పొరేషన్ ముజాహిద్, డిడి గిరిజన శాఖ విజయలక్ష్మి, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాస చారి, జిల్లా ఉపాధికల్పన అధికారిణి మాధవి, పరిశ్రమల శాఖ ఏడి నకుల్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోండి: పోలీస్ కమిషనర్

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:
జూన్ 20 వ తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షి దారులు సద్వినియోగం చేసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ విజ్ఞప్తి చేశారు. చిన్న చిన్న కక్షలు పెంచుకుని...ఆర్థిక భారంతో పాటు సమయాన్ని వృథా చేసుకోవద్దని సూచించారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా ఇరువైపుల సమ్మతితో సమస్యలను త్వరితగతిన పరిష్కరించుకునే అవకాశం అందుబాటులో ఉందని తెలిపారు. రాజీ చేసుకునే అవకాశమున్న వివిధ రకాల కేసులు క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితం కుటుంబ సమస్యలకు సంబంధించిన కేసులు, డ్రంకన్ డ్రైవ్, మోటారు వాహన చట్ట ఉల్లంఘనలు, చెక్ బౌన్స్ కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం తదితర కేసులు పరిష్కరించుకోవచ్చు అని వివరించారు. న్యాయశాఖ అందిస్తున్న ఈ అవకాశాన్ని కక్షి దారులు వినియోగించుకోవాలని సూచించారు.

# ఫుడ్ పార్కులో భారీ కుంభకోణం....

- తెలంగాణ భూమి ఆంధ్ర వా సికి దారదత్తం....
- రాష్ట్రంలో రాక్షసపాలన కొనసాగుతుంది....
- సెంట్రల్ విజిలెన్స్ విచారణ కోరుతూ ప్రధానికి లేఖ...
- రూ. 4వేల కోట్ల కేంద్ర నిధులతో ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం..
- బీజేపీ జాతీయ నేత పొంగులేటి..

సత్తుపల్లి జూన్ 17 ప్రభాతవార్త :





- గ్రీన్ ఫీల్డ్ లో మొక్కలు నాటిన పొంగులేటి..

సత్తుపల్లి మండలం బుగ్గపాడు ఫుడ్ పార్కులోని భూములను అతి తక్కువ ధరలతోఆంధ్రపారిశ్రామికవేత్తకు ధారాధాత్తం చేసి పెద్ద భూ కుంభకోణానికి పాల్పడ్డారని బిజెపి జాతీయ నాయకుడు, తమిళనాడు, కర్ణాటక, రాష్ట్రాల కో ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి ఆరోపించారు. సత్తుపల్లి మండల పర్యటనకు బుధవారం వచ్చిన ఆయన బుగ్గపాడు పార్కును పరిశీలించి ఇక్కడ ఉన్న నిర్మాణాలు పరిశీలించిన అనంతరం పత్రికలు వారితో మాట్లాడుతూ ఫుడ్ పార్క్ భూములు అమ్మకాల్లో పారదర్శకత లోపించిందని పొంగులేటి ఈ సందర్భంగా ఆరోపించారు. క్యాబినెట్ ఆమోదం లేకుండా, భూముల అమ్మకంలో వేలంపాట నిర్వహించకుండా అతి తక్కువ ధరలకు విక్రయించారని ఆరోపించారు. నిరుపేద రైతుల ఆశలను అడియాసలు చేస్తూ నిబంధనలకు పాతరపెట్టారని, శిత్తశుద్ధి ఉంటే శ్వేత పత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయమై కేంద్ర విజిలెన్స్ కమిషన్ ద్వారా విచారణ జరిపిస్తామని, అవసరమైతే సిబిఐ చేత ఎంక్వయిరీ చేపించాలని ప్రధాని మోడీని కోరనున్నట్లుఈ సందర్భంగా పొంగిలేటి డిమాండ్ చేశారు. ఫుట్ పార్క్ నిర్మాణంలో కేంద్ర ప్రభుత్వం 49 కోట్ల రూపాయలుకేటాయించుమని, ఈ నిధులతో పాటు నాబార్డ్ భాగస్వామి కూడా ఉందని ఇక్కడ రైతులకు న్యాయం జరిగే వరకూ పోరాడుతామని పొంగిలేటి పేర్కొన్నారు.

సత్తుపల్లి పర్యటనకు వచ్చిన ఆయన ఏం సూరు సమీపంలోని ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవేపై మొక్క నాటారు.. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ హైవేను రాష్ట్ర ప్రభుత్వం తన ఖాతాలో జమ చేసుకుందని ఎద్దేవా చేశారు.ప్రజలకు అవసరమైన అన్ని వసతులు కల్పిస్తూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం వికసిత్ భారత్ వైపు ప్రయాణిస్తుందన్నారు.. ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా ప్రజల అవసరాలు తీర్చే పరిస్థితి లేదన్నారు.. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో కేంద్ర ప్రభుత్వ పథకాలు మంజూరవుతున్నాయని, ప్రధానికి కృతజ్ఞత చెప్పాలనే కనీస ఆలోచన ఈ రాష్ట్ర నేతలకు లేకపోవడం దురదృష్టకరమని పొంగులేటి పేర్కొన్నారు. తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణాన్ని తన ఖాతాలో జమ చేసుకున్నారు. అయినా పర్వాలేదు.. కానీ ప్రధానికి కృతజ్ఞత చెప్పడం మరిచారని ఆయన ఆరోపించారు..

- సింగరేణిలో భారీ అవినీతి...

యావత్ సింగరేణి సంస్థలో అవినీతి అక్రమాలు కోట్ల రూపాయల్లో ఉన్నాయని పొంగులేటి సుధాకర్ రెడ్డి ఆరోపించారు.. ఓపెన్ టెండర్లు లేకుండా సత్తుపల్లి శైలో బంకర్ ప్రైవేటు వ్యక్తులకు దారాదత్తం చేయడం, 16వేల టన్నుల బొగ్గు దొడ్డిదారిన బ్లాక్ మార్కెట్ కు చేరడం, కమిషన్లకు బొగ్గు గనులు ధారదత్తం చేయడం, క్వార్టర్స్ నిర్మాణాల్లో భారీగా అవినీతికి పాల్పడటం వంటి ఎన్నో అడ్డదారి పనులు సింగరేణిలో జరిగాయని ఆరోపించారు.. వాటిపై కూడా సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ తో విచారణ జరిపిస్తామని పేర్కొన్నారు.. కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి నంబూరి రామలింగేశ్వర రావు, జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రుద్ర ప్రదీప్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నలగడ్డ నరేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావు, జిల్లా కార్యదర్శి భాస్కర్ని వీరంరాజు, పట్టణ, మండల కమిటీ అధ్యక్షులు బానోత్ విజయ్, శాలి శివకృష్ణ, నూతల కంటి మోనిక, ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ నూతల కంటి పెద్దిరాజు,గోర్ల ప్రభాకర్ రెడ్డి, ఆ పార్టీ నాయకులు, వందనపు భాస్కరరావు,పర్సా రాంబాబు, రఘునాథరెడ్డి, భీమిరెడ్డి బాలకృష్ణారెడ్డి, బండి వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నిరాశ్రయులైన కుటుంబాలను పరామర్శించిన ఓరుగంటి బిక్షమయ్య

అశ్వాపురం,ప్రభాతవార్త, జూన్ 17:



అశ్వాపురం మండలంలో బుధవారం అకస్మాత్తుగా వచ్చిన గాలివానకు ఇళ్ల పై కప్పులు లేచిపోయి, ఇల్లు కూలిపోయిన నిరాశ్రయ కుటుంబాలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య పరామర్శించారు. మండల కేంద్రంలోని బుడుగు బజార్ లో నివాసం ఉంటున్న బైరోజు కాంతమ్మ కు చెందిన రేకుల ఇల్లు కూలటంతో,అలాగే సీతారాంపురం గ్రామంలో నివాసం ఉంటున్న నూప వెంకన్న ఇంటి పైకప్పు గాలి దుమారానికి కిందపడి పూర్తిగా ధ్వంసం కాగా వారి కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పారు. విపరీతంగా వీచిన ఈదురు గాలులకు, కురిసిన భారీ వర్షానికి, ముందస్తుగానే, కుటుంబ సభ్యులు అప్రమత్తమై బయటకు,పరుగులు తీయడంతో ప్రాణాపాయం నుండి బయటపడ్డామని, ఇంటిపైకప్పులు పూర్తిగా ధ్వంసం కావడంతో ఇంట్లో ఉన్న గృహోపకరణాలు, నిత్యావసర వస్తువులు కూడా దెబ్బతిన్నాయని నిరాశ్రయ కుటుంబాలు తెలపడంతో వారి సమస్యను వెంటనే పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య, చరవాణి ద్వారా సమాచారం తెలియపరచి ఇండ్లు కోల్పోయిన వారి కుటుంబాల యొక్క పరిస్థితులు తెలియపరిచారు. శాసనసభ్యుల చొరవతో వారికి ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేపిస్తానని హామీ ఇవ్వారు.చరవాణిలో విషయం తెలుసుకున్న వెంటనే, ఎమ్మెల్యే తక్షణ సహాయం కింద ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చెయిస్తానని హామీ ఇస్తూ, నిరాశ్రయ కుటుంబాలకు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సబ్బ పిచ్చయ్య,గ్రామ శాఖ అధ్యక్షుడు కందుల లక్ష్మణ్ అలిశెట్టి శ్రీను గ్రామస్తులు వార్డు సభ్యులు తదితరులు కుటుంబాలను పరామర్శించినారు.



## విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ



**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 17:** మణుగూరు మండలంలోని కట్టుమల్లారం గిరిజన సంక్షేమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జగిడి ప్రసాద్, ఉప సర్పంచ్ కోండ్రు శ్రీను, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. సత్యదేవి మాట్లాడుతూ, పుస్తకాలు ప్రతి విద్యార్థి కలలను లిఖించే పునాది అని, విద్య ద్వారానే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు నరహరి, ఆయా సరోజిని, చంద్రయ్య, సమ్మయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





## మిడిదొడ్ల సేవలు చిరస్మరణీయం

**- సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నేత ఆవునూరి మధు**



మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 17:

ప్రజల కోసం, కార్మికుల కోసం ఎన్నో ఉద్యమాలు నిర్మించి విజయాలు సాధించారని ఆయన సేవలు చిరస్మరణీయమని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నేత ఆవునూరి మధు కొనియాడారు. ఆయన బుధవారం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, ఐ ఎఫ్ టి యు మణుగూరు డివిజన్ ఆధ్వర్యంలో కామ్రేడ్ మిడిదొడ్ల నాగేశ్వరావు సంతాప సభ బుధవారం న మణుగూరు మండలంలోని కూనవరం గ్రామం లో డివిజన్ నాయకులు సాధనపల్లి రవి అధ్యక్షతన నిర్వహించారు. కామ్రేడ్ మిడిదొడ్ల నాగేశ్వరావు ఆశయాల సాధన కోసం పోరాడడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరావు, మణుగూరు డివిజన్ కార్యదర్శి జక్కుల రాంబాబు, జిల్లా ఏఐకేఎంఎస్ అధ్యక్షుడు కల్తి వెంకటేశ్వర్లు, అధ్యక్షురాలు పెద్దగోని ఆదిలక్ష్మి, గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు యస్ డి నాసర్ పాషా, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి దుర్గం ప్రణయ్ కుమార్, పివైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు ముసలి సతీష్, రాపర్తి లక్ష్మి మ్మ, పావురాల లాలయ్య, రవి, నల్ల రమేష్, ఐ మల్లికార్జున్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గార్ల వెంకటేశ్వర్లు, లారీ అసోసియేషన్ నాయకులు, పెద్ద ఎత్తున బంధుమిత్రులు కాంట్రాక్ట్ కార్మికులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## డిప్యూటీ తాసిల్దార్‌గా రమేష్ భాధ్యతలు

పినపాక, ప్రభాతవార్త, జూన్ 17:



తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దారుగా సబకా రమేష్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇదే కార్యాలయంలో అయన రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల ప్రభుత్వం ప్రమోషన్ ఇచ్చిన నేపథ్యంలో డిటి గా ఇదే కార్యాలయంలో బాధ్యతలను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆయనకు కార్యాలయ సిబ్బంది, సహచర ఉద్యోగులు, పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "అన్నఅక్క మెంటర్ షిప్" శిక్షణ



మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 17:

తెలంగాణ కళాశాల విద్యాశాఖ 202627 విద్యా సంవత్సరం నుండి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఖిఅన్నఅక్క మెంటర్ షిప్‌ఖి రెండ్రోజుల శిక్షణా కార్యక్రమం బుధవారం మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. వాల్యా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్స్ అయిన పాల్వంచ అనుబోస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రవికుమార్, మాస్టర్స్ ఎన్. సుష్మ, వి. కళ్యాణి, కె. సౌమ్య, ఫిరోజ్‌లు విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. డిగ్రీ మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థుల కోసం ఉద్దేశించిన ఈ ఇంటర్న్‌షిప్ కార్యక్రమంలో భాగంగా.. విద్యార్థులు సమీప ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లి 6 నుండి 10వ తరగతి విద్యార్థులకు కృత్రిమ మేధ (ఏఐ), డిజిటల్ అక్షరాస్యత, డిజిటల్ టూల్స్, అధునాతన సాంకేతికతలు, సురక్షి త వినియోగం వంటి అంశాలపై జూలై 1వ తేదీ నుండి 30 గంటల పాటు బోధించాల్సి ఉంటుందని, ఈ మెంటర్ షిప్ పూర్తి చేసిన ప్రతి డిగ్రీ విద్యార్థికి ఒక అకాడమిక్ క్రెడిట్ లభిస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నోడల్ ఆఫీసర్స్ వీణ, నాగిరెడ్డి, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నోడల్ ఆఫీసర్స్ లక్ష్మణ్, ప్రతాప్ విద్యార్థులు పాల్గొన్నారు.

## భద్రతతో కూడిన ఉత్పత్తే లక్ష్యం

**- మణుగూరు ఏరియా రక్షణ సమావేశంలో డైరెక్టర్ (పిపి) కొప్పుల వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (మైనింగ్) డా. ఐ. సత్యనారాయణ**

మణుగూరు:, ప్రభాతవార్త, జూన్ 17:



సింగరేణి సంస్థలో భద్రత విషయంలో ఎక్కడా రాజీ పడకుండా, యంత్రాల పనిగంటలను పెంచి ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించాలని, భద్రతతో కూడిన ఉత్పత్తే లక్ష్యం అని డైరెక్టర్ (పి పి) కొప్పుల వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (మైనింగ్) డా. ఐ. సత్యనారాయణ పిలుపునిచ్చారు. బుధవారం మణుగూరు ఏరియా ఇల్లందు క్లబ్‌లో జరిగిన 19వ ఏరియా లెవెల్ త్రైపాక్షిక రక్షణ సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. కోల్ ఇండియాతో పోలిస్తే సింగరేణి బొగ్గు ధరలు ఎక్కువగా ఉన్నందున మార్కెట్ పోటీని తట్టుకునేలా వ్యయాన్ని అదుపు చేస్తూ, 202627 సంవత్సరపు లక్ష్యమైన 65 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధనకు అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. గనుల్లో సైంటిఫిక్ స్టడీ నిర్వహించి లైటింగ్, రక్షణ చర్యలపై ఉద్యోగులకు అవగాహన కల్పించాలని, కాంట్రాక్ట్ కార్మికుల భద్రత, వేతనాల పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. ఏరియా జీఎం దుర్గం రాంచందర్ మాట్లాడుతూ.. మణుగూరు ఏరియాలో ప్రమాద రహిత ఉత్పత్తి కొరకు పటిష్ట ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని, క్షేత్రస్థాయిలో వర్క్ ఇన్స్పెక్టర్లు, సూపర్‌వైజర్లు అలసత్వం వహించకుండా కార్మికులకు దిశానిర్దేశం చేయాలన్నారు. ఈ సమావేశంలో డీఎంఎస్ అధికారులు, కార్పొరేట్ జీఎం (సేఫ్టీ) కే. సాయిబాబు, యూనియన్ ప్రతినిధులు వై. రాంగోపాల్, వి. కృష్ణం రాజు, వి. మదన్‌నాయక్, ఏరియా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.





## ఐఎఫ్‌టీయూ నేత నాగేశ్వరావుకు ఘన నివాళి



**మణుగూరు, ప్రభాత వార్త, జూన్ 17:** ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు, మణుగూరు ప్రాంత సుపరిచితులు మిడిదోడ్ల నాగేశ్వరావు దినకర్మల కార్యక్రమం బుధవారం కూనవరంలోని ఆయన స్వగృహంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వరావు చిత్రపటానికి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి, మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, మండల కార్యదర్శి జక్కుల రాజబాబు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి తోట రమేష్, సీనియర్ నాయకులు ఎస్కే సర్వర్, మంగి వీరయ్య, ఏఐటీయూసీ కోశాధికారి కొత్తపల్లి సీతారాములు, భీమరాజు కృష్ణ, గోడిశాల రాములు, కోటయ్య, లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యనారాయణ, ట్రాన్స్‌పోర్టు అధ్యక్షుడు చంద్రరావు పాల్గొన్నారు.

## నిరాశ్రయులైన కుటుంబాలను పరమర్శించిన ఓరుగంటి బిక్షమయ్య

అశ్వాపురం, ప్రభాతవార్త, జూన్ 17:

అశ్వాపురం మండలంలో బుధవారం అకస్మాత్తుగా వచ్చిన గాలివానకు ఇళ్ల పై కప్పులు లేచిపోయి, ఇల్లు కూలిపోయిన నిరాశ్రయ కుటుంబాలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య పరామర్శించారు. మండల కేంద్రంలోని బుడుగు బజార్ లో నివాసం ఉంటున్న బైరోజు కాంతమ్మ కు చెందిన రేకుల ఇల్లు కూలటంతో, అలాగే సీతారాంపురం గ్రామంలో నివాసం ఉంటున్న నూప వెంకన్న ఇంటి పైకప్పు గాలి దుమారానికి కిందపడి పూర్తిగా ధ్వంసం కాగా వారి కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పారు. విపరీతంగా వీచిన ఈదురు గాలులకు, కురిసిన భారీ వర్షానికి, ముందస్తుగానే, కుటుంబ సభ్యులు అప్రమత్తమై బయటకు, పరుగులు తీయడంతో ప్రాణాపాయం నుండి బయటపడ్డామని, ఇంపైకప్పులు పూర్తిగా ధ్వంసం కావడంతో ఇంట్లో ఉన్న గృహోపకరణాలు, నిత్యావసర వస్తువులు కూడా దెబ్బతిన్నాయని నిరాశ్రయ కుటుంబాలు తెలపడంతో వారి సమస్యను వెంటనే పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య, చరవాణి ద్వారా సమాచారం తెలియపరచి ఇండ్లు కోల్పోయిన వారి కుటుంబాల యొక్క పరిస్థితులు తెలియపరిచారు. శాసనసభ్యుల చొరవతో వారికి ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేపిస్తానని హామీ ఇచ్చారు. చరవాణిలో విషయం తెలుసుకున్న వెంటనే, ఎమ్మెల్యే తక్షణ సహాయం కింద ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తానని హామీ ఇస్తూ, నిరాశ్రయ కుటుంబాలకు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సబ్బ పిచ్చయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు కందుల లక్ష్మణ్ అలిశెట్టి శ్రీను గ్రామస్తులు వార్డు సభ్యులు తదితరులు కుటుంబాలను పరామర్శించినారు.



## కేటీఆర్‌తో దిండిగాల రాజేందర్ భేటీ

**- డిజిటల్ సభ్యత్వ నమోదు విజయవంతం చేయాలని పిలుపు**

ఇల్లందు, జూన్ 17, ప్రభాతవార్త:





ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలో ఎన్నికల కమిషన్ చేపట్టిన ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా బూత్ లెవల్ ఏజెంట్లకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన సమావేశానికి రాష్ట్ర మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకుడు, మాజీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్ హెలిప్యాడ్ వద్ద కేటీఆర్‌ను శాలువాతో సన్మానించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి చేపట్టనున్న డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కార్యకర్తలు ఉత్సాహంగా పూర్తి చేయాలని కేటీఆర్ సూచించినట్లు దిండిగాల రాజేందర్ తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లుతూ ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్యపరచాలని పార్టీ శ్రేణులకు కేటీఆర్ దిశానిర్దేశం చేసినట్లు పేర్కొన్నారు. పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్టం చేయడంతో పాటు గ్రామస్థాయి నుంచి నాయకులు, కార్యకర్తలు ప్రజలకు చేరువ కావాలని కేటీఆర్ సూచించినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఇల్లందు ఉపాధ్యక్షుడు మహమ్మద్ జాఫర్ హుస్సేన్, నాయకులు మూలగుండ్ల ఉపేందర్, లలిత్ పాసి, మునిగంటి శివ తదితరులు పాల్గొన్నారు.

## మామిడిగుండాల సీలింగ్ భూములకు పట్టాలు ఇవ్వాలి

**- సాగులో ఉన్న గిరిజన రైతులకే హక్కులు కల్పించాలి: అఖిలపక్ష నాయకుల డిమాండ్**



ఇల్లందు, జూన్ 17, ప్రభాతవార్త:
మామిడిగుండాల గ్రామ పరిధిలోని నెమరుగొమ్ముల రాఘవేంద్రరావు సీలింగ్ భూముల్లో దశాబ్దాలుగా సాగు చేస్తున్న గిరిజన, ఆదివాసి రైతులకు హక్కుదారు పట్టాలు మంజూరు చేయాలని అఖిలపక్ష నాయకులు ప్రభుత్వం, రెవెన్యూ అధికారులను డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక చంద్ర కృష్ణమూర్తి విజ్ఞాన భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య మాట్లాడుతూ, నెమరుగొమ్ముల రాఘవేంద్రరావుకు చెందిన 4,000 ఎకరాలకు పైగా సీలింగ్ భూముల్లో ఇప్పటికే సుమారు 2,500 ఎకరాలను సాగులో ఉన్న రైతులకు కేటాయించారని తెలిపారు. మిగిలిన భూములను కూడా ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిశీలించి, అర్హులైన సాగుదారులకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనేక సంవత్సరాలుగా ఈ భూముల సమస్య పరిష్కారం కోసం పోరాటం చేస్తున్నప్పటికీ ఇప్పటికీ పూర్తి స్థాయిలో న్యాయం జరగలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భూములకు స్పష్టమైన హద్దులు లేకపోవడంతో ఈ ప్రాంతంతో ఎలాంటి సంబంధం లేని వ్యక్తులు వచ్చి సాగులో ఉన్న రైతులను బెదిరింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు కేటాయించిన భూములకు సరిహద్దులు నిర్ధారించి, హక్కుదారు పట్టాలు అందించాలని కోరారు. ఈ అంశంపై దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, జిల్లా కలెక్టర్, ఆర్డీవో, స్థానిక తహసీల్దార్‌లను కలిసి వినతిపత్రాలు సమర్పిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో అఖిలపక్ష నాయకులు నబి, భాస్కర్, లక్ష్మయ్య, సంజీవ్, సిలివేరి సత్యనారాయణ, వీరభద్ర, కృష్ణ, రాంబాబు, ఆర్ఎస్పీ బోస్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**- 47 మందికి సీఎం సహాయనిధి చెక్కులు**

**- 56 మందికి కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధి**

**- రూ.56 లక్షలకుపైగా ఆర్థిక సాయం పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య**

ఇల్లందు, జూన్ 17, ప్రభాతవార్త:
రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆపదలో ఉన్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) వరంలా మారిందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. బుధవారం ఇల్లందులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం సహాయనిధి, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్య సమస్యలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ప్రభుత్వం తక్షణ సహాయం అందిస్తోందన్నారు. రాజకీయాలకు అతీతంగా సహాయం కోరిన ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తోందని స్పష్టం చేశారు. ఇల్లందు మండలం, పట్టణ పరిధికి చెందిన 47 మంది బాధితులకు సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. అదే విధంగా కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద 56 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.56,06,496 విలువైన చెక్కులను అందజేసినట్లు వెల్లడించారు. పేద కుటుంబాల ఆర్థిక భారం తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. ప్రజల ఆశీర్వాదాలతో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో ముందంజలో ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై పెరుగుతున్న ప్రజాదరణను చూసి ప్రతిపక్షాలు ఓర్వలేక అసత్య ఆరోపణలకు పాల్పడుతున్నాయని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత జరిగిన పార్లమెంట్, గ్రామపంచాయతీ, మున్సిపల్ ఎన్నికల ఫలితాలే ప్రజలు ఎవరిని విశ్వసిస్తున్నారో స్పష్టం చేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, అజ్మీరా వంశీ, చిల్లా విజయభారతి, రాధ కమల్ కోరి, మెరుగు కార్తీక్, దండు సారయ్య, నీరుడు ఉపేంద్ర, ఉల్లింగ విజయలక్ష్మి, మహమ్మద్ జాఫర్, కొర్లపాటి శివకిరణ్, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.










**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## పూసపల్లి మైన్‌ను వెంటనే ప్రారంభించాలి: బీఎంఎస్ - ఎస్సీఎంకేఎస్

ఇల్లెందు అర్బన్, జూన్ 17, ప్రభాతవార్త: జేకే5 ఓసీ ఎక్స్‌టెన్షన్



పరిధిలోని పూసపల్లి మైన్ పనులను ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేసి వెంటనే ప్రారంభించాలని బీఎంఎస్-ఎస్సీఎంకేఎస్ నాయకులు నాయిని సైదులు సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. బొగ్గు పుట్టినిల్లు అయిన ఇల్లందు ఏరియా మనుగడను కాపాడేందుకు పూసపల్లి మైన్ ప్రారంభం అత్యవసరమని వారు పేర్కొన్నారు. అదేవిధంగా కేసీ2 గనిలోని క్యాంటీన్‌లో ప్రస్తుతం అందిస్తున్న ఉదయం టిఫిన్‌తో పాటు మధ్యాహ్న భోజన సౌకర్యాన్ని కూడా కల్పించాలని కోరారు. కార్మికులకు ప్లే డేలు పెంచి వారి సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఇల్లందు ఏరియా వర్క్‌షాప్‌లోని ఎలక్ట్రికల్ సెక్షన్ పైకప్పు శిథిలావస్థకు చేరుకుందని, అక్కడ విలువైన విద్యుత్ పరికరాలు ఉన్నందున రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని వెంటనే మరమ్మతులు చేపట్టాలని యాజమాన్యాన్ని కోరారు. లేకపోతే యంత్ర సామగ్రి దెబ్బతినే ప్రమాదం ఉందని హెచ్చరించారు. గత డిసెంబర్ నెలలో ఎన్నికల విధులకు వెళ్లిన సెక్యూరిటీ సిబ్బందికి ఇప్పటివరకు టీఏ, డీఏ బిల్లులు చెల్లించకపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. జాప్యానికి కారణమైన లోపాలను సరిదిద్ది సంబంధిత బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే హెచ్‌బీఎల్ఆర్ఎస్ (హౌసింగ్ బిల్డింగ్ లోన్ రీయింబర్స్‌మెంట్ స్కీమ్) కింద అర్హులైన కార్మికులకు చెల్లించాల్సిన రూ.50 వేల వడ్డీ మొత్తాన్ని వెంటనే విడుదల చేయాలని కోరారు. ఇల్లందు ఏరియా ఆసుపత్రిలో కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న అన్ని సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని బీఎంఎస్-ఎస్సీఎంకేఎస్ నాయకులు యాజమాన్యాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కార్మికుల మద్దతుతో ఎన్నికైన అధికార, ప్రాతినిధ్య సంఘాలు కార్మికుల సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## ఎరువుల దుకాణాలను తనిఖీ

**- జిల్లా అధికారి బాబురావు**

**ఆళ్లపల్లి జూన్ 17 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఆళ్లపల్లి మర్కోడు గ్రామంలో విత్తనాలు ఎరువులు దుకాణాలు షాపులలో జిల్లా మండల వ్యవసాయ శాఖఅధికారులు బాబూరావు, కుమార్ రాజా బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే వర్షాలన్ని దృష్టిలో పెట్టుకొని రైతులు ఎలాంటి



ఇబ్బందులు పడకుండా ముందస్తుగానే ఎరువుల దుకాణాలలో యూరియాని ఏర్పాటు చేయడం జరిగిందని రైతులు కూడా ఈ సంవత్సరం వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశాలు ఉన్నాయి కనుక రైతులందరూ పత్తి సాగులో అంతర్గత పంటగా కంది వేసుకోవాలని అన్నారు. ఈరోజు నుండి వ్యవసాయ రైతులకు యాప్ ద్వారా యూరియాను తీసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో గొరెశెట్టి శ్రీనివాస్ అనుమోల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## ఊపిరితిత్తుల వ్యాధితోనే జోజి మృతి

**గ్రామంలో శానిటేషన్ పనులు ముమ్మరంగా చేపట్టండి**

**డిపిఓ రాంబాబు ఆదేశం..**

*తల్లాడ జూన్ 17: ప్రభాతవార్త*

మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలోని పలు రహదారులను జిల్లా పంచాయతీ అధికారి టి రాంబాబు పరిశీలించారు బుధవారం ఎంపీడీవో ఎస్ శ్రీధర్ రాజుతో కలిసి గ్రామాలు జరుగుతున్న పనులను కలిసి



పరిశీలించారు మంగళవారం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతూ మృతి చెందాడని అతని ప్రాథమిక నివేదికలను బట్టి వెల్లడించారు వాగి జ్యోతి అని యువకుడు ఇటీవల అనారోగ్యానికి గురికాగా హైదరాబాదు లో వైద్యం చేయించుకుంటూ మృతిచెందగా కుటుంబాన్ని పరామర్శించి వైద్య నివేదికలను డాక్టర్తో అడిగి నివేదిక తెప్పించుకున్నారు ఊపిరితిత్తుల సమస్యతో జోజి ఇబ్బందులు పడుతున్న విషయాన్ని డిపిఓ వెల్లడించారు ఊపిరితిత్తుల వ్యాధితో మృతి చెందాడని గాంధీ ఆసుపత్రి వైద్యులు కూడా నివేదిక ఇచ్చారని ఈ సందర్భంగా ప్రకటించారు అనంతరం గ్రామాలు చేపట్టిన శానిటేషన్ పండ్లను పరిశీలించారు ఈ సందర్భంగా గ్రామంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయమని వైద్యుల్ని ఆదేశించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప సర్పంచ్ గ్రామానికి చెందిన నాయకులు పాల్గొన్నారు

## పినపాక ప్రతిష్ట పెంచే విధంగా ఫలితాలు ఉండాలి:

### సర్పంచ్ గుర్రం..

*తల్లాడ జూన్ 17 ప్రభాతవార్త*

ఈ విద్యా సంవత్సరం పినపాక జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు పాఠశాల ప్రతిష్ట పెరిగేలా ఫలితాలు



ఉండాలని పినాపాక సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు కోరారు బుధవారం పాఠశాలలో ప్రభుత్వం మంజూరు చేసిన పాఠ్యపుస్తకాలను ఉప సర్పంచ్ హెచ్ఎం తో కలిసి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపండి చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన ఫలితాలు వచ్చాయని రాబోయే విద్యా సంవత్సరం కూడా ఉపాధ్యాయులు రెట్టింపు ఉత్సాహంతో కష్టపడి ప్రభుత్వ పాఠశాలల ప్రస్తుత పెంచే విధంగా కష్టపడి బోధన చేయాలని కోరారు

## తాళ్లగూడెంలో వివో బిల్డింగ్ నిర్మాణానికి పుచ్చకాయల దంపతులు స్థలం వితరణ

*కామేపల్లి, జూన్ 17 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం తాళ్లగూడెం గ్రామం లో నూతనంగా నిర్మించనున్న వివో బిల్డింగ్ నిర్మాణానికి అవసరమైన విలువైన స్థ లాన్ని పుచ్చకాయల కృష్ణ యాదవ్ భద్రమ్మ దంపతులు,పుచ్చకాయల వెంకటస్వామి ఆశా దంపతులు,పుచ్చకాయల శ్రీనివాస్ సుజాత దంపతులు బుధవారం వితరణగా అందజేశారు.స్వయంకృషి వివో బిల్డింగు కు 2 కుంటల స్థలం ను వారు వితరణగా అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లకావత్ సునీత, పంచాయతీ కార్యదర్శి విజయ్, వార్డు స భ్యులు పుచ్చకాయల చిన్న వెంకటేశ్వర్లు, పుచ్చకాయల కోటయ్య,వీరనారాయణ, అప్పారావు,మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, నల్లమోతు వెంకట నర్సయ్య, వెంకన్న,బొల్లు జనార్ధన్, పుచ్చకాయల సత్యానారాయణ,రాఘవమ్మ,మంగమ్మ,అరుణ,గ్రామస్తులు పాల్గొని స్థలదాతలను అభినందించారు.వారి దాతృత్వాన్ని ప్రశంసించారు.తొలుత స్థల దాతలు స్థల దాన పత్రం ను పంచాయతీ సర్పంచ్ లకావత్ సునీత, కార్యదర్శి విజయ్ లకు అందజేయడం జరిగింది

## ఆచరించి పలువురికి ఆదర్శంగా నిలిచిన ఉపాధ్యాయుడు

*దమ్మపేట రూరల్ జూన్ 17 ప్రభాతవార్త :*

వేరొకరికి చెప్పేముందు తామే ఆచరించి చూపాలనే మాటలు నిజం చేసి చూపించారు మండల పరిధిలోని నాగుపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న ఎం.కీర్య. తమ బిడ్డలను కూలీలుగా చూడద్దని కాయ కష్టం చేసైనా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలలో ఉన్నత



చదువులు చదివించాలన్న నేటి తల్లిదండ్రులు తాపత్రయాన్ని మనం చూస్తూనే ఉన్నాం. కానీ అందుకు విరుద్ధంగా ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ తన పిల్లలను ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో చదివించగలిగే అవకాశం ఉండి కూడా తాను పనిచేస్తున్న పాఠశాలలోనే తమ పిల్లలను చేర్పించి పలువురుకు ఆదర్శంగా నిలిచారు ఉపాధ్యాయుడు కీర్య. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, నిష్ణాతులైన ఉపాధ్యాయులు, మెరుగైన వసతులు ఉన్నాయని నమ్మకాన్ని ప్రజల్లో పెంపొందించేందుకు ఒక గొప్ప ముందడుగు వేశారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థ పై తనకున్న నమ్మకాన్ని నిబద్ధతను చాటుకున్నారు. ఆదర్శవంతమైన నిర్ణయాన్ని తీసుకున్న ఉపాధ్యాయుడు కీర్య ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి. సరళ, ఉపాధ్యాయ బృందం, పాఠశాల కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు అభినందించారు.

## రోడ్లపై గుంతలు పూడ్చివేత

*దమ్మపేట రూరల్ జూన్ 17 ప్రభాతవార్త :*



మండల కేంద్రంలోని అంతర్గత రహదారులపై ఏర్పడ్డ గోతులను ఉప సర్పంచ్ ఆంగోత్ శ్రీను వార్డు సభ్యులతో కలిసి మరమ్మత్తులను చేపట్టారు. ఈ గుంతల వలన ప్రమాదాలు జరుగుతుండడంతో ప్రజల సౌకర్యార్థం తాత్కాలిక పనులు చేపట్టినట్టు ఉపసర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, రూపా రాంబాబు, పగడాల గోపి, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అటవీ శాఖ అధికారుల ఆధీనంలో నాలుగురు వ్యక్తులు

*దమ్మపేట రూరల్ జూన్ 17 ప్రభాతవార్త :*

దమ్మపేట అటవీ రేంజ్ పరిధిలోని గండుగులపల్లి బీట్ నందు అటవీ జంతువులను వేటాడేందుకు ఉపయోగించే నాటు తుపాకీతో సంచరిస్తున్న నలుగురు నిందితులను అటవీ శాఖ అధికారులు అదుపులోకి తీసుకున్నారు.






## అనంతారం క్లస్టర్‌లో రైతులకు అవగాహన సదస్సు

*అశ్వారావుపేట రూరల్, జూన్ 17 ప్రభాతవార్త:*

మండలంలోని ఆనంతారం క్లస్టర్ పరిధిలో గల రైతులకు యూరియా యాప్, ప్రకృతి వ్యవసాయం, సన్న రకాల సాగుపై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా సహాయ వ్యవసాయ సంచాలకులు పి. రవికుమార్ మాట్లాడుతూ



రైతులు యూరియా యాప్‌ను ఎలా వినియోగించుకోవాలో వివరించి, యాప్ ద్వారా లభించే సేవలు ప్రయోజనాల గురించి అవగాహన కల్పించారు. అలాగే నాబార్డ్ ప్రతినిధి వెంకటేశ్వర్లు ప్రకృతి వ్యవసాయం యొక్క ప్రాముఖ్యతను వివరించి, రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సహజ పద్ధతుల ద్వారా పంటల సాగు చేపట్టడం వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు తెలిపారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ సన్న రకాల వరి సాగు, ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితులు, వాటి ప్రభావం రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు అవగాహన కల్పించారు. రైతులకు యూరియా బస్తాలు 4068 నారాయణపురం, అశ్వారావుపేట సొసైటీల్లో ఉన్నాయని రైతులు పహణీ ద్వారా వ్యవసాయ శాఖ అధికారుల దగ్గర రిజిస్టర్ చేసుకొని పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి పి శ్రీనివాసరావు, నాబార్డ్ ప్రతినిధి వెంకటేశ్వర్లు,గ్రామ సర్పంచ్ అనూష దేవి,వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓలు) షకీరా భాను, సతీష్, రవీంద్రరావు, సూరిబాబు పాల్గొన్నారు.

## మొద్దులగూడెంలో సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

*దమ్మపేట, జూన్ 17 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని మొద్దులగూడెం గ్రామంలో ఇటీవల ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న వారికి మంజూరైన చెక్కులను సర్పంచ్ బేతం రుక్మిణి, కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు రావు రఘు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని, హాస్పిటల్‌లో చికిత్స పొందిన నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని అన్నారు. అర్హులైన కుటుంబాలకు నేరుగా సహాయాన్ని అందించడం ద్వారా వారి ఆస్పత్రి ఖర్చులకు ఎంతో కొంత సహాయ పడుతుందన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల మంజూరు విషయంలో అశ్వారావుపేట నియోజకవర్గం మొదటి స్థానంలో ఉందని, దీనికి ముఖ్య కారణం స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ ప్రత్యేక శ్రద్ధ వహించడమేనని పేర్కొన్నారు. పేదల పక్షాన నిలబడే ఇటువంటి నాయకుడు దొరకడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఇటువంటి నాయకుడు ప్రజల గుండెల్లో చిర స్థాయిలో నిలిచిపోతారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఉన్నత విద్యతోనే ఉత్తమ భవిష్యత్తు..

కొణిజర్ల జూన్ 17(ప్రభాత వార్త) :

మండల పరిధిలో చిన్నమునగాల గ్రామ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీవిద్యార్థులకు, చేయూత ట్రస్ట్, ఆశా జ్యోతి ట్రస్ట్ ఆధ్వర్యంలో..స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగ మల్లేశ్వరరావు, గ్రామ సర్పంచ్ పూనాటి బాబురావు, పంచాయతీ కార్యదర్శి చిట్టెమ్మ, ట్రస్ట్



సభ్యులు,ఉపాధ్యాయులు పావగంటి రవి,లతో కలిసి విద్యార్థులందరికీ పెన్నులు, పెన్సిల్స్,నోట్ పుస్తకాలు,అట్టలు,బ్యాగులు, భోజనం తినడానికి స్టీల్ ప్లేట్లు అందించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్,ఉపాధ్యాయులు పావగంటి రవి మాట్లాడుతూ ఉన్నత విద్యతోనే ఉత్తమ భవిష్యత్తు అని విద్యార్థులందరూ గుర్తించాలని,ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలని,అట్టి లక్ష్య సాధనలో ఎన్ని కష్టాలు ఎదురైనా తట్టుకొని నిలబడి ఉన్నతంగా చదువుకొని,ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, ఆకాంక్షించి, విద్యాభివృద్ధి కోసం చేయూత ట్రస్టును ఏర్పాటు చేయడం జరిగిందని, అందుకు శక్తి వంచన లేకుండా సహాయ సహకారాలు అందిస్తున్న ట్రస్ట్ అధ్యక్షులు, విద్యావేత్త,ప్రధానోపాధ్యాయులు వెల్పుల జయరాజు కి గ్రామం తరపున కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో స్థానిక పంచాయతీ వార్డ్ మెంబర్లు శ్రీను, కరుణాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్నబాబు, యమ్మార్పీయస్ మండల అధ్యక్షులు ఇలారపు మురళి,విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు హాజరైనారు.

## విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించిన కౌన్సిలర్ దొంతేబోయిన వెంకటేశ్వర్లు

వైరా టౌన్ జూన్ 17 (ప్రభాతవార్త)

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 11 వార్డు సోమవారం లో వార్డు కౌన్సిలర్ దొంతేబోయిన వెంకటేశ్వర్లు విద్యార్థులకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలకతో అక్షరాభ్యాసం ను ఆయన చేయించారు.అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దొంతేబోయిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలని వారి భవిష్యత్తుకు బాల్యంలోనే పునాది వేయాలని ఉపాధ్యాయులు భావితరాల భవిష్యత్తును నిర్ధారించే విధంగా తీర్చిదిద్దాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ లీలా మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## వైరాలో సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ కు భారీ అభినందన సభ విజయవంతం

కాంగ్రెస్ పార్టీలో పని చేసే ప్రతి కార్యకర్తకు పార్టీ తగిన గుర్తింపు నిస్తుందని పార్టీ పదవులు ఎవరికి ఊరికే రావని పార్టీ కార్యకర్తలు పార్టీ అభివృద్ధికి పనిచేయాలని రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ ఎమ్మెల్యే మాలోతు రాందాసు నాయక్ కోరారు

వైరా టౌన్ జూన్ 17 (ప్రభాతవార్త)

వైరా నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం స్తంభాద్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (సుడా) చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఏర్పాటుచేసిన అభినందన సభలో చైర్మన్ దుర్గా ప్రసాద్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైరా పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో రాష్ట్ర హస్తకళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ ఖమ్మం సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర హస్తకళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీలో పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు డిప్యూటీ



సీఎం మల్లు భట్టి విక్రమార్క సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పార్టీ కార్యకర్త నుంచి సర్పంచ్ గా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా సుడా చైర్మన్గా ఉన్నతమైన పదవులు అందుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సముద్రం లాంటిదని పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరికి పదవులు వస్తాయని అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఉండి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీని భలోపేతం చేసి 9 అసెంబ్లీ స్థానాలు గెలుచుకునేందుకు కృషి చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సారథ్యంలో రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారని అన్నారు, సుడా చైర్మన్ పువాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఖమ్మం స్తంభాద్రి అర్బన్ డెవలప్మెంట్ అథా రిటీ ఆధ్వర్యంలో వైరాకు అధిక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. తనను ఈ ప్రాంత వాసిగా గుర్తించి భారీ స్థాయిలో అభినందన కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్, హస్తకళల చైర్మన్ నాయుడు సత్యనారాయణ,జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, మునిసిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ, డాక్టర్ సెల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాపా మురళీకృష్ణ, మహిళా జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, మార్కెట్ చైర్మన్ బోళ్ల గంగారావు, జిల్లా అభినందన యూత్ అధ్యక్షులు సాయి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నూతి వెంకటస్వామి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, టౌన్ అధ్యక్షులు సీతారాములు, ఆత్మ చైర్మన్ మట్టూరి వెంకటేశ్వర్లు,రాంపూడి రోషయ్య,పమ్మి అశోక్, సర్పంచుల సంఘం అధ్యక్షులు శీలం చంద్రశేఖర్ రెడ్డి, వీరంశెట్టి సీతారాములు, దాసరి దానియేలు, వడ్డే నారాయణ, మచ్చా బుజ్జి,పూసలపాడు సొసైటీ చైర్మన్ గాలి శ్రీనివాసరావు, దొడ్డా పుల్లయ్య,పాలేటి నరసింహారావు, స్వర్ణ నరేందర్,మొక్కా శేఖర్ గౌడ్,శ్యాంబాబు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## రైతులకు మేలు చేస్తున్న యూరియా యాప్‌సీజన్ కు సరిపోను యూరియా నిల్వలు

**తొందరపడి విత్తనాలు నాటవద్దు ::**

**విత్తన దుకాణాలను తనిఖీ చేసిన డీఏవో పుల్లయ్య**

కారేపల్లి: జూన్ 17 (ప్రభాతవార్త)

రైతులు యూరియా కోసం ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఖమ్మం జిల్లాలో ప్రవేశపెట్టిన యూరియా యాఫ్ విజయవంతమై క్యూలైన్ల కనుమరుగయ్యాయని జిల్లా వ్యవసాయాధికారి దనసరి పుల్లయ్య అన్నారు. బుధవారం సింగరేణి మండలంలో సొసైటీ ఆధ్వర్యంలోని యూరియా సేల్ పాయింట్లను ఆయన తనిఖీ చేశారు. విత్తనాల దుకాణాలను పరిశీలించి దుకాణాలలో ఉన్న విత్తన ప్యాకెట్లు, స్టాక్ రిజిస్టర్లు, విత్తనాల లైసెన్సులు, బిల్లు పుస్తకాలను తనిఖీ చేశారు. ప్రతి రైతుకు తప్పని సరిగా బిల్లు ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం కారేపల్లి సొసైటీలో రైతులతో సమావేశం నిర్వహించారు. రైతులకు పార్మర్ రిజిస్ట్రీ, వర్షాభావ పరిస్థితులు, ప్రత్యామ్నాయ పంటల సాగు, నానో యూరియా, నానో డిఏపీ పై జిల్లా వ్యవసాయాధికారి దనసరి పుల్లయ్య వివరించారు. యూరియా యాఫ్ తో రైతుకు దిగులు తగ్గిందన్నారు. వచ్చే వ్యవసాయ సీజన్ నుండి దేశం అంతట అన్ని రకాల ఎరువులకు యాప్ బుకింగ్ రానుందన్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో మేడ్చల్, రంగారెడ్డి జిల్లాలలో యూరియా, డిఏపీ తో పాటు ఇతర కాంప్లెక్స్ ఎరువులు సైతం యాఫ్ ద్వారానే అమ్మకాలు సాగుతున్నాయన్నారు. ఈ సీజన్ లో ప్రయివేటు డీలర్లు యూరియా అమ్మకాలకు సముఖత చూపటం లేదని, మార్క్ ఫెడ్ ద్వారా అందిస్తున్న రేట్లు గిట్టుబాటు కావటం లేదని ప్రయివేటు వారు యూరియాను దుకాణాలకు తెప్పించటం లేదన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సహకార సంఘాల ఆధ్వర్యంలో రైతు వేదికలు, సేల్ పాయింట్ల ద్వారా అమ్మకాలు చేయిస్తున్నట్లు తెలిపారు. గత ఖరీఫ్ సీజన్ సెప్టెంబర్ చివరి నాటికి 32 వేల టన్నుల యూరియా వాడకం జరిగిందని తెలిపారు. ఈ ఏడాది 35 వేల టన్నులకు అంచనా వేశామని దానికి అనుగుణంగా ఇప్పటికే 21వేల టన్నుల యూరియా ఖమ్మం జిల్లాకు వచ్చి ఉందన్నారు. ఇంక రావల్సిన 14వేల టన్నులు త్వరలో రానుందన్నారు. వర్షాభావ పరిస్థితులలో అరుతడి పంటలవైపు మొగ్గుచూపాలని రైతులను కోరారు. ఎలినో ప్రభావం కనిపిస్తుందని, కార్తె వచ్చిందని ఎండలలో విత్తనాలు నాటి నష్టపోవద్దని సూచించారు. పత్తి పంటను జులై 15వ తేది వరకు విత్తుకోవచ్చన్నారు. వర్షాలు రాక ముందే తొంతరపడి విత్తనాలు విత్తుకోవద్దన్నారు. బోరుబావులలో సైతం భూగర్భజలాలు అడుగంటాయని, వాటి క్రింద వరి వేసే రైతులు సాగు తగ్గించి పెసర, మినుము, జొన్న పంటలను వేసుకోవాలని సూచించారు. యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియా వాడాలని, కాంప్లెక్స్ ఎరువులలో సైతం యూరియా ఉంటుందని తెలిపారు. యూరియా వేయటంతో ద్వారా 70 శాతం వృధ్ధా అయి కేవలం 30 శాతం మాత్రమే పంటకు అందుతుందన్నారు. నానో యూరియా, నానో డిఏపీలు తక్కువ ఖర్చు ఎక్కువ ప్రతిఫలం వస్తుందని పరీక్షలు నిర్వహించిన అనంతరమే సిఫార్స్ చేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైరా ఏడివో తుమ్మలపల్లి కరుణశ్రీ, ఏవో అనిల్, ఏఈవో లు నరేష్, మహేష్, మున్నీ, సొసైటీ కార్యదర్శి బొల్లు హనుమంతరావు, ఆత్మ కమిటీ డైరక్టర్ భూక్యా పద్మ తదితరులు పాల్గొన్నారు






## లాల్య తండాలో ఆలోత్ హరి మృతి

**నివాళులర్పించిన మద్దులపల్లి సర్పంచ్**

**మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేత**

కామేపల్లి, జూన్ 17 (ప్రభాతవార్త):

కామేపల్లి మండలం లాల్య తండా గ్రామానికి చెందిన ఆలోత్ హరి అనారోగ్యంతో మృతి చెందారు.హరి మృతి పట్ల మద్దులపల్లి సర్పంచ్ పడిగ నాగమణి సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సాను భూతిని వ్యక్తం చేశారు.మృతుని కుటుంబ సభ్యులకు రూ.5000 బుధవారం ఆర్థిక సాయం గా అందజేశారు.ఈ కార్యక్రమం లో అజ్మీరా రాకేష్,మద్దులపల్లి ఉప స ర్పంచ్ గద్దం వెంకటేశ్వర్లు,బిఆర్ఎస్ మం డల నాయకులు సామ మోహన్ రెడ్డి,కాట్రాల రాంబాబు,మొర్రి మేకల నాగయ్య, ఇమ్మడి వెంకన్న,కదారి సైదులు,నిమ్మల సైదులు, కదారి పరమేష,జక్కుల రాం బాబు,భూక్యా లాలు,లకావత్ బావ్ సింగ్, భూక్యా షెవియా,లావుడ్య రామారావు, లకావత్ లాల్సింగ్,అజ్మీరా హరీష్ తదితరులు పాల్గొని హరి మృతదేహానికి నివా ళులర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు.



# సింహద్వారా ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే..

సత్తుపల్లి జూన్ 17 ప్రభాతవార్త:



సత్తుపల్లి పట్టణం జె.వి.ఆర్ పార్క్ సమీపంలో ఉన్న శ్రీ ప్రసన్న గణపతి గుడి సింహ ద్వారం ప్రతిస్థాపన మహోత్సవ పూజా కార్యక్రమం బుధవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కామయ్యపాలెం శ్రీ దత్త



సాయి ఆశ్రమం వ్యవస్థాపకులు శ్రీ అనగానంద స్వామి, శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ లు ముఖ్య అతిథులుగా హాజరు కాగాఆలయ కమిటీ వారికి సాదరంగా ఆహ్వానం పలికే ప్రత్యేక పూజలు చేయించారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రిహన బేగం కమల్ పాషా, వైస్ చైర్మన్ బొంతు సుమలత, ఆలయ కమిటీ బాధ్యులు కొత్తూరు ప్రభాకర్ రావు, కూసంపూడి శ్రీనివాసరావు, తదితర కమిటీ సభ్యులు,సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, మహమ్మద్ కమల్ పాషా, సత్తుపల్లి మున్సిపల్ కౌన్సిలర్స్, ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.




# కల్లూరులో హాస్టల్స్ బడిబాట

కల్లూరు, జూన్ 17, ప్రభాతవార్త:



కల్లూరు లోని ఎస్సీ, బీసీ, ఎస్టీ ,వసతి గృహాల సంక్షేమ అధికారులు హాస్టల్ బడిబాట ఇంటింటికి వసతి గృహాల సంక్షేమ అధికారులు గ్రామాల్లో ఇంటింటికి తిరిగి విద్యార్థులను వసతి గృహాల్లో అన్ని సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని కరపత్రాలు పంపిణీ చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులతో అవగాహన కల్పించి అడ్మిషన్లు చేర్పించుకుంటున్నారు. మండల పరిధిలోని చిన్న కోరుకొండి లో వెంకటేశ్వరరావు, కల్లూరులో ఎస్సీ వసతి గృహంలో రామకృష్ణ ,బీసీ వసతి గృహంలో శివాని, గిరిజన ఆశ్రమ పాఠశాలలో శ్రీనివాస్ లు గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థుల వివరాలను తీసుకుని గృహ సందర్శన చేస్తూ విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ప్రభుత్వం కల్పిస్తున్న పలు సంక్షేమ పథకాలను పౌష్టికాహారం మెనూ తోపాటు పుస్తకాలు ఏకరూప దుస్తులు ట్యూటర్లు అనేక సంక్షేమ పథకాలను వారికి అందిస్తుందని విశాలమైన ఆహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలను చదివిస్తూ వారి విద్యాభివృద్ధికి తోడ్పాటును అందిస్తున్నామని నిరంతర పర్యవేక్షణలో ఉంటూ ఉన్నామని సంక్షేమ పథకాలు ప్రభుత్వం అందిస్తుందని ఇంటింటికి తిరిగి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ తమ వసతి గృహాల్లో ఉత్తమ ఫలితాలు వస్తున్నాయని క్రమశిక్షణ పద్ధతిని అలవాటు చేస్తూ ప్రత్యేక పర్యవేక్షణతో అన్ని సౌకర్యాలను అందిస్తున్నామని వసతి గృహాల సంక్షేమ అధికారులు వసతి గృహాల అధికారులు హాస్టల్స్ బాట పట్టారు దీంతో విద్యార్థుల సంఖ్య క్రమేపి పెరుగుతుందని వారు వివరించారు.

# సింగరేణి కాంట్రాక్ట్ డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్ష ఉపాధ్యక్షులు ప్రసాదరావు, అంజని కుమార్...

సత్తుపల్లి జూన్ 17 ప్రభాతవార్త:

సత్తుపల్లి పట్టణం సింగరేణి సంస్థ లో కాంట్రాక్ట్ డ్రైవర్స్ అసోసియేషన్ బుధవారం జరిగినఎన్నికల్లో ప్రెసిడెంట్ వల్లెపు ప్రసాదరావు , వైస్ ప్రెసిడెంట్ చెట్టి మల్ల అంజని కుమార్ ను ఎన్నుకున్నారు. సింగరేణి సంస్థపై ఆధారపడి పనిచేస్తున్న సింగరేణి ప్రభావిత ప్రాంత భూనిర్వాసితుల కు సింగరేణి సంస్థ కాంట్రాక్ట్ పద్ధతిన సంస్థలో వాహనాలు పెట్టుకోవడానికి అవకాశం కల్పించి ఉపాధి కల్పిస్తున్నందున సింగరేణి సంస్థకు ఎల్లప్పుడు డ్రైవర్స్ అసోసియేషన్ తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని



ప్రసాదరావు , అంజని కుమారులు తెలియజేశారు. అదేవిధంగా డ్రైవర్లకు రావాల్సి న జీతభత్యాల పెరుగుదల సి.ఎం.పి.ఎఫ్ ఈ.ఎస్.ఐ, హాస్పటల్ సదుపాయాలు ప్రతి ఒక్కరికి వర్తించేలా కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్ట్ యూనియన్ నాయకులు , డ్రైవర్లు , ఉద్యోగులు పాల్గొన్నారు.

# కందుకూరు గ్రామంలో బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా రాగమయి...

వేంసూర్,జూన్ 17,ప్రభాతవార్త:

వేంసూరు మండలం కందుకూరు గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో బుధవారం రోజు బడి బాట కార్యక్రమం లో పాల్గొని,పుస్తకాలు పంపిణీ చేసిన,సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా.రాగమయి దయానంద్.కష్ట పడి,ఇష్ట పడి,పట్టుదల తో చదివి జీవితంలో ఉన్నత స్థాయి లో ఉండాలి అని విద్యార్థిని,విద్యార్థులకు ఎమ్మెల్యే సూచించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యా,వైద్యం,వ్యవసాయం పై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ,ప్రగతి పదం వైపు నడిపిస్తున్నారు అని తెలియజేసారు.పిల్లలు ఫోన్ లకు దూరంగా ఉండాలి అని,తల్లి తండ్రులు,పిల్లలు ఏమి చేస్తున్నారు అని శ్రద్ధ చూపాలి,గమనించాలి అని.రేపటి భవిష్యత్ ఈనాటి మన చదువు మీద ఆధారపడి ఉంటుంది అని పాఠశాల చిన్నారుల కు తెలియజేసారు.



గురువులను,తల్లి తండ్రులను,సమాజం ను గౌరవించాలి అని పాఠశాల విద్యార్థులకు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎంఈఓ చలంచర్ల వెంకటేశ్వరరావు, కందుకూరు ఇంచార్జ్ ప్రిన్సిపాల్,పాఠశాల ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ చైర్మన్,వేంసూరు మండలం ఎఎంసి వైస్ చైర్మన్ వెంకటప్ప రెడ్డి,సొసైటీ చైర్మన్ గొర్ల సంజీవ రెడ్డి,ఖమ్మం జిల్లా డీసీసీ సెక్రటరీ సోమిరెడ్డి,వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి,అట్లూరి సత్యనారాయణ రెడ్డి,బరిణిపాడు నాని,కందుకూరు గ్రామ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,వార్డ్ సభ్యులు,మహిళలు,యూత్ నాయకులు,వెంకటేశ్,రవి,శ్రీను తదితరులు పాల్గొన్నారు..

# బదిలీపై వెళ్తున్న సిఐ అశోక్ రెడ్డిని సన్మానించిన స్పెషల్ బ్రాంచ్ పోలీస్



అశ్వాపురం,ప్రభాతవార్త, జూన్ 17:

అశ్వాపురం మండలంలో రెండు సంవత్సరాలు సీఐగా బాధ్యతలు నిర్వహించి మండల ప్రజల చే మన్ననలు పొంది బదిలీపై వెళ్తున్న నేపథ్యంలో సిఐ అశోక్ రెడ్డి కి స్పెషల్ బ్రాంచ్ పోలీసులు మంగీలాల్, నాగేశ్వరరావు లు ఘనంగా శాలువాతో సన్మానించి సత్కరించారు. భవిష్యత్తులో వారు ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

# కొత్తగూడెం ఇల్లెందు రోడ్డు బంద్

- ట్రాఫిక్ డైవర్షన్‌పై డిఎస్పీ సూచనలు

కొత్తగూడెం క్రైమ్, జూన్ 17 ప్రభాతవార్త:

ఇల్లందు క్రాస్ నుండి బొమ్మనపల్లి క్రాస్ మధ్యన ఉన్న లోతువాగు గ్రామం వద్ద జాతీయ రహదారి (ఎన్హెచ్ 930పి) పైన ఉన్న ఓవర్ బ్రిడ్జి రిపేర్ పనులు జరుగుచున్నందున గురువారం ఉదయం నుండి ట్రాఫిక్ డైవర్షన్ చేయడం జరుగుతుందని కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ తెలిపారు. వాహనదారులకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా ట్రాఫిక్ సూచనలను తెలియజేసారు. వాహనదారులు దీనిని గమనించి, పోలీసులు నిర్దేశించిన రూట్లలో వెళ్ళవలసినదిగా సూచించడమైనది.

1. ఇల్లందు నుండి పాల్వంచ వైపు వెళ్ళు వాహనదారులు (రూట్ మ్యాప్)

భారీ లోడ్ వాహనాలు :

బొమ్మనపల్లి క్రాస్ హేమచంద్రాపురం శేషగిరినగర్ పోస్ట్ ఆఫీస్ సెంటర్ మున్సిపల్ ఆఫీస్ ఓల్డ్ కొత్తగూడెం జగ్గు తండా నవభారత్ మీదగా పాల్వంచ వెళ్లగలరు.

ఆర్టీసీ బస్సులు, 4వీలర్స్, 3వీలర్స్, 2వీలర్స్:

బొమ్మనపల్లి క్రాస్ హేమచంద్రాపురం శేషగిరినగర్ పోస్ట్ ఆఫీస్ సెంటర్ బస్ స్టాండ్ ఓల్డ్ డిపో ఇల్లందు క్రాస్ నుండి పాల్వంచ వెళ్లగలరు.

2. పాల్వంచ నుండి ఇల్లందు వైపు వెళ్ళు వాహనదారులు (రూట్ మ్యాప్)

భారీ లోడ్ వాహనాలు:

నవభారత్ జగ్గు తండా ఓల్డ్ కొత్తగూడెం మున్సిపల్ ఆఫీస్ పోస్ట్ ఆఫీస్ సెంటర్ శేషగిరినగర్ హేమచంద్రాపురం నుండి బొమ్మనపల్లి క్రాస్ మీదగా వెళ్లగలరు .

ఆర్టీసీ బస్సులు, 4వీలర్స్, 3వీలర్స్, 2వీలర్స్:

ఇల్లందు క్రాస్ ఓల్డ్ డిపో బస్ స్టాండ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్ శేషగిరినగర్ హేమచంద్రాపురం నుండి బొమ్మనపల్లి క్రాస్ మీదగా వెళ్లగలరు.

3. పాల్వంచ నుండి ఖమ్మం వైపు వెళ్ళు వాహనదారులు (రూట్ మ్యాప్)

భారీ లోడ్ వాహనాలు:

నవభారత్ జగ్గు తండా ఓల్డ్ కొత్తగూడెం మున్సిపల్ ఆఫీస్ పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుండి ఖమ్మం వెళ్లగలరు.

ఆర్టీసీ బస్సులు, 4వీలర్స్, 3వీలర్స్, 2వీలర్స్:

ఇల్లందు క్రాస్ ఓల్డ్ డిపో బస్ స్టాండ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుండి ఖమ్మం వెళ్లగలరు.

4. ఖమ్మం నుండి పాల్వంచ వైపు వెళ్ళు వాహనదారులు (రూట్ మ్యాప్)

భారీ లోడ్ వాహనాలు:

పోస్ట్ ఆఫీస్ సెంటర్ మున్సిపల్ ఆఫీస్ ఓల్డ్ కొత్తగూడెం జగ్గు తండా నవభారత్ నుండి పాల్వంచ వెళ్లగలరు.

ఆర్టీసీ బస్సులు, 4వీలర్స్, 3వీలర్స్, 2వీలర్స్:

పోస్ట్ ఆఫీస్ సెంటర్ బస్ స్టాండ్ ఓల్డ్ డిపో ఇల్లందు క్రాస్ నుండి పాల్వంచ వెళ్లగలరు.

5. పాల్వంచ నుండి విజయవాడ వైపు వెళ్ళు వాహనదారులు (రూట్ మ్యాప్)

భారీ లోడ్ వాహనాలు:

నవభారత్ జగ్గు తండా ఓల్డ్ కొత్తగూడెం మున్సిపల్ ఆఫీస్ రామావరం మీదగా విజయవాడ వెళ్లగలరు.

ఆర్టీసీ బస్సులు, 4వీలర్స్, 3వీలర్స్, 2వీలర్స్:

ఇల్లందు క్రాస్ ఓల్డ్ డిపో బస్ స్టాండ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్ రామావరం మీదగా విజయవాడ వెళ్లగలరు.



6. విజయవాడ నుండి పాల్వంచ వైపు వెళ్ళు వాహనదారులు (రూట్ మ్యాప్)

భారీ లోడ్ వాహనాలు:

మున్సిపల్ ఆఫీస్ ఓల్డ్ కొత్తగూడెం జగ్గు తండా నవరత్ నుండి పాల్వంచ వెళ్లగలరు.

ఆర్టీసీ బస్సులు, 4వీలర్స్, 3వీలర్స్, 2వీలర్స్:

పోస్ట్ ఆఫీస్ సెంటర్ బస్ స్టాండ్ ఓల్డ్ డిపో ఇల్లందు క్రాస్ నుండి పాల్వంచ వెళ్లగలరు. ప్రయాణీకులు, వాహనదారులు పోలీస్ సిబ్బందికి సహకరించి సురక్షి తంగా ప్రయాణించవలసిందిగా కోరారు.

## పారిశుధ్యం పట్ల అప్రమతంగా ఉండాలి

**సీజనల్ వ్యాధులు రాకుండా ముందుస్తు చర్యలు**

**ఖమ్మం డి.ఎల్.పి.ఓ విజయలక్ష్మి వెల్లడి**

*నేలకొండపల్లి, జూన్ 17 (ప్రభాతవార్త):*

గ్రామాలలో పారిశుద్ధం పట్ల అప్రమతంగా ఉండాలని ఖమ్మం డివిజనల్ పంచాయతీ అధికారి విజయలక్ష్మి వెల్లడించారు. బుధవారం చెరువుమాధారం, బైరవునిపల్లి గ్రామాలలో ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయాలలో పలు రికార్డులను ఆమె పరిశీలించారు. నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా డి.ఎల్.పి.ఓ విజయలక్ష్మి మాట్లాడుతూ రానున్న వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా పారిశుద్ధం పై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. మురుగునీటి నిల్వలు లేకుండా ప్రజలను చైనత్యం చేయాలని అన్నారు. తాగునీరు కలుషితం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. నర్సరీలలో ప్రతీ మొక్క లెక్క ఉండాలన్నారు. సర్ కార్యక్రమంలో నిరక్ష్యం చేయవద్దన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల పంచాయతీ అధికారి యం.శ్రీనివాసరావు, ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు జీ.రవి, బీ. బాషా తదితరులు పాల్గొన్నారు.



## యూరియా బుకింగ్ పై అవగాహన కలిగి ఉండాలి.

**కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు సతీష్ వెల్లడి**

*నేలకొండపల్లి, జూన్ 17 (ప్రభాతవార్త):*

యూరియా యాప్ బుకింగ్ పై రైతులకు అవగాహన కలిగి ఉండాలని కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు సతీష్ వెల్లడించారు. బుధవారం రాజేశ్వరపురం, నాచేపల్లి, మంగాపురంతండా తదితర గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులను నిర్వహిఒచారు. ఈ సందర్భంగా వ్యవసాయ సహాయ సంచాలకులు సతీష్ మాట్లాడుతూ రైతుల సౌకర్యార్థం ఇంటి నుంచే యూరియాను బుకింగ్ చేసుకునేందుకు ప్రభుత్వం యాప్ ను ఏర్పాటు చేసిందన్నారు. బుకింగ్ చాలా సులభతరం అన్నారు. యూరియా పంపిణీ పారదర్శకంగా ఉండేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రైతులు విత్తనాలు కొనుగోలు సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతీ కొనుగోలుకు సంబంధించి రశీదులను తప్పకుండా తీసుకోవాలన్నారు. ఎలినో తుఫాన్ ప్రభావం వలన కాలం ను బట్టి పంటలను ఎంచుకోవాలన్నారు. పంట మార్పిడి చాలా అవసరం. అన్నారు. వాతావరణ పరిస్థితులు రైతులు గమనించి తగిన నిర్ణయం తీసుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల వ్యవసాయాధికారి యం.రాధ, చెరువుమాధారం మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, సొసైటీ చైర్మన్ బాలాజీ, రైతు ప్రతినిధులు గోబ్రియా నాయక్, ఆయా గ్రామాల ఏఈవో లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## మత్స్యకారులకు ముగిసిన నైపుణ్య శిక్ష

*కూసుమంచి, జూన్ 17 (ప్రభాతవార్త) :*

మత్స్యపరిశోధన స్థానం, పాలేరు, పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం హైదరాబాదు వారి ఆధ్వర్యంలో, భారతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ది బ్యాంక్, వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వము న్యూఢిల్లీ వారి ఆర్థిక సహకారంతో, తెలంగాణ మత్స్య కారులకు, మత్స్య రైతులకు జరుగుతున్న బయోఫ్లాక్ విధానంలో చేపల సాగు అను అంశంపై నైపుణ్యాభివృద్ది శిక్షణా కార్యక్రమ బుధవారంతో విజయవంతంగా ముగిసినట్లు పాలేరు స్థానం శాస్త్రవేత్త ఎం శ్యాప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం, నాగర్ కర్నూల్, రాజన్న సిరిసిల్ల, సూర్యాపేట జిల్లాల నుంచి 25 మంది మత్స్య రైతులు, మత్స్యకారులు హాజరైనారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఖమ్మంజిల్లా నాబార్డ్ డీడీఎం ఎల్. సుజిత్ కుమార్ మాట్లాడుతూ..బయోఫ్లాక్ విధానమనే ఈ అధునాతన చేపల సాగు విధానం ద్వారా మన తెలంగాణ మత్స్య రైతులు మరింత లాభాలు ఆర్జించగలరని

## గ్రామాలలో పారిశుధ్యమే ప్రధానం..

**సర్పంచులు, కార్యదర్శుల సమావేశంలో మండల అధికారులు**

*కూసుమంచి, జూన్ 17 (ప్రభాతవార్త) :*

రానున్నది వ్యాధుల కాలం అని, పారిశుధ్యమే పరమౌషధం అని ఎంపీడీవో అన్నారు. బుధవారం కూసుమంచి మండలపరిషత్ కార్యాలయం సమావేశమందిరంలో మండల అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ



సందర్భంగా ఎంపీడీవో టీ జశ్వంత్ కుమార్ మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో మండలంలోని ప్రతి గ్రామంలో మురుగు నీరు, వర్షపు నీరు నిల్వలేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మురుగు నీరు నిల్వలలో వ్యాధికారక దోమలు పెరిగి విషజ్వరాలు, అనేక రకాల వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందని తెలిపారు. ముందస్తుగా మురికి వాడలను గుర్తించి, అక్కడ తగిన చర్యలు చేపట్టి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సి న బాధ్యత ప్రజాప్రతినిధులు, అధికారులపైనే ఉందని సూచించారు. ఎప్పటికప్పుడు ఫాగింగ్ చేపట్టి, బ్లీచింగ్ చల్లించి దోమపుట్టకుండా..దోమ కుట్టకుండా అనే నినాదంతో ప్రతి ఒక్కరు సమన్వయం చేసుకుని ఈ మూడు నెలలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అనంతరం మండల వైద్యాధికారి సాయికుమార్ మాట్లాడుతూ..గ్రామాలలో ఎక్కడ జ్వరపీడితులు ఉన్నా వెంటనే ప్రభుత్వాసుపత్రికి తరలించాలని కోరారు. మండలవ్యాప్తంగా అన్ని గ్రామాలలో వైద్యారోగ్య సిబ్బంది ఆశా నుంచి ఏఎన్ఎంలు ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రైడే నిర్వహిస్తారని, అందులో ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం కావాలని అప్పుడే వ్యాధి రహిత సమాజం సాధ్యమవుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల సర్పంచ్ లతో పాటు, తహసీల్దార్ డీ సైదులు, ఎంపీవో, ఎంఈవో వీరస్వామి, మండల పశువైద్యాధికారి, ఏపీవో, ఏపీఎం(ఐకేపీ) పంచాయతీ కార్యదర్శులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నేడు ఇన్ స్ట్రక్టర్ పోస్టులకు ఇంటర్వ్యూలు

**ఎంఈవో రాయల వీరస్వామి**

*కూసుమంచి, జూన్ 17 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలంలోని చేగొమ్మ, జీళ్ళచెరువు, పీఎస్ కూసుమంచి, కూసుమంచి ఎస్సీ కాలనీ, నాయకన్ గూడెం, చౌటపల్లి, పాలేరు పాఠశాలలలో ప్రీ ప్రైమరీ ఇన్ స్ట్రక్టర్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు నేడు (గురువారం) కూసుమంచి మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రం (ఎమ్మార్సీ)లో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంఈఓ రాయల వీరస్వామి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇంటర్వ్యూలు ఉదయం 9:00 గంటలకు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. ఉదయం నాయకన్ గూడెం, పాలేరు, కూసుమంచి ఎస్సీ కాలని, జీళ్ళచెరువు పాఠశాలలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఇంటర్వ్యూకు హాజరు కావాలని, మధ్యాహ్నం 2గంటల నుంచి పిఎస్ కూసుమంచి, చౌటపల్లి, చేగొమ్మ పాఠశాలలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు హాజరు కావాలని, అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్స్ వెంట తీసుకొనిరావాలని ఎంఈవో తెలిపారు. ఆయా పోస్టులకు శుక్రవారం ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయాకు దరఖాస్తు చేసుకున్న వారంతా ఒరిజినల్ సర్టిఫికెట్లు వెంట తీసుకుని హాజరవ్వాలని ఆయన కోరారు.

ఆకాంక్షించారు. అనంతరం సిరిసిల్ల మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు చొప్పరి రామచంద్రం మాట్లాడుతూ నేర్చుకున్న ప్రతి విషయాన్ని ఆచరణలో పెట్టి లాభాలు పొందాలని కోరారు. పాలేరు స్థానం శాస్త్రవేత్త బానోతు దివ్య మాట్లాడుతూ..బయోఫ్లాక్ సిస్టంలో సాధారణంగా వచ్చే వ్యాధులను గురించి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సబ్సిడీ పథకాల గురించి మత్స్య రైతులకు క్లుప్తంగా వివరించారు. అనంతరం శిక్షణ పొందిన రైతులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.






## కేటీఆర్‌కు పచ్చబొట్టు అభిమానం వివరించిన కందాల

*ప్రభాత వార్త, ఖమ్మం రూరల్:*

మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు తన పట్ల ఓ అభిమాని తన అభిమానాన్ని ప్రతిబింబిస్తూ వేయించుకున్న పచ్చబొట్టు విషయాన్ని మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి స్వయంగా కేటీఆర్‌కు



వివరించారు. పాలేరు నియోజకవర్గం పరిధిలో నిర్వహించిన కార్యక్రమం అనంతరం సాయి గణేష్ నగర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఈ ఘటన చోటు చేసుకుంది.ఈ సందర్భంగా మేకల ఉదయ్ అనే అభిమాని తన అభిమానానికి గుర్తుగా పచ్చబొట్టు వేసుకున్న ఫోటోతో పాటు బీఆర్ఎస్ పార్టీ పట్ల తనకున్న నిబద్ధత, అభిమానాన్ని వ్యక్తం చేస్తున్న క్రమంలో కొన్ని ఇబ్బందులు, ఒత్తిడులు, నిర్బంధాలకు గురవుతున్నట్లు అభిమాని చెప్పిన విషయాన్ని కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. అభి భిమాని చూపించిన ప్రేమాభిమానంపై స్పందించిన కేటీఆర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎలాంటి పరిస్థితుల్లోనూ మనోధైర్యం కోల్పోవద్దని సూచించినట్లు తెలిపారు. ప్రజల్లో పార్టీకి ఇప్పటికీ ఆదరణ ఉందని, రాబోయే రోజుల్లో ప్రజల ఆశీర్వాదంతో తిరిగి తమ ప్రభుత్వం ఏర్పడుతుందనే నమ్మకాన్ని వ్యక్తం చేసినట్లు పేర్కొన్నారు.

## మధ్యాహ్న భోజనంలో నాణ్యత లేకుంటే చర్యలు

**జిల్లా ఇంటర్ విద్యాధికారి కే.రవిబాబు వెల్లడి**

*నేలకొండపల్లి, జూన్ 17 (ప్రభాతవార్త):*

ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించకుంటే చర్యలు తీసుకుంటామని జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి, నేలకొండపల్లి మండల స్పెషల్ ఆఫీసర్ కె.రవిబాబు హెచ్చరించారు. బుధవారం గువ్వలగూడెం గ్రామం లోని ప్రభుత్వ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులను భోజనం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులకు ఆయన పలు సూచనలు చేశారు. వంట గదులు, తరగతి గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా రవిబాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం, ఆహారం ను అందించాలని చెప్పారు. మెనూ ప్రకారం భోజనాలు పెట్టకపోతే చర్యలు తీవ్రంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వం బలోపేతం చేస్తుందన్నారు. ప్రభుత్వ బడులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, గువ్వలగూడెం గ్రామ సర్పంచ్ రావెళ్ల జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ యంత్రాంగం ముందస్తు అప్రమత్తం

## నకిలీ విత్తనాలు అంటగట్టి రైతులను మోసం చేయాలని చూస్తే ఉపేక్షించేది లేదు

## వీడియో కాన్ఫిరెన్స్ లో పోలీస్ కమిషనర్ సునీల్ దత్



ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త

జిల్లాలో రానున్న రోజుల్లో భారీ వర్షాల వల్ల ఏ ఒక్కరికి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ యంత్రాంగాన్ని ముందస్తు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. రానున్న వర్షాలు, నకిలీ విత్తనాల విక్రయాలపై తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై జిల్లా పోలీస్ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫిరెన్స్ లో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని గతంలో పడిన భారీ వర్షాలతో చెరువులు, కుంటల వద్ద నీటి ఉధృతి ప్రవహించడం ద్వారా దెబ్బ తిన్న వంతెనలు, చప్టలను సందర్శించడం, వరద ప్రభావం ఎంతవరకు వచ్చిందో పరిశీలించి స్థానిక ప్రజలతో మాట్లాడి ప్రమాదాల భారీన పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు.ముంపు ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల ప్రజలకు తక్షణ సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా వర్షాల వల్ల ఎక్కడా ట్రాఫిక్ జామ్ కాకుండా, నీరు నిల్వ ఉండకుండా మున్సిపల్, ఇతర విభాగాలతో సమన్వయం చేసుకుంటూ రోడ్లను క్లియర్ చేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా పకడ్బంది చర్యలు తీసుకోవాలని, ఎవరైనా ప్రముఖ బ్రాండెడ్ కంపెనీల విత్తనాల పేరుతో నాసి రకం, నకిలీ విత్తనాలు అంటగట్టి రైతులను మోసం చేయాలని చూస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. ముఖ్యంగారైతులు సైతం విత్తనాలు కొనుగోలు సమయంలో అప్రమత్తత పాటించాలన్నారు. తక్కువ ధరలకు తెలియని వ్యక్తుల నుండి కొనుగోలు చేసి మోసపోవద్దని అన్నారు. కొంతమంది దళారులు ముఠాలుగా ఏర్పడి, తక్కువ డబ్బుకు విత్తనాలు ఇస్తామని ఆశ చూపి రైతులను మోసం చేస్తారని, ఇటువంటి వారిపై గ్రామాల్లో సైతం నిఘా పెట్టామని తెలిపారు. నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వెంటనే మండల వ్యవసాయ శాఖ అధికారికి గాని స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మార్కెట్ లో నకిలీ విత్తనాల విక్రయం జరుగకుండా టాస్క్ ఫోర్స్ బృందాల నిరంతరం పర్యవేక్షణ వుంటుందని తెలిపారు.



## నేషనల్ అప్రెంటీస్ షిప్ ట్రైనింగ్ స్కీంను సద్వినియోగం చేసుకోవాలి

### యువతకు విస్తృత అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

ఖమ్మం జూన్ 17, ప్రభాతవార్త

నేషనల్ అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్ స్కీమ్‌ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అధికారులు, సంస్థలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,నేషనల్ అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్ స్కీమ్ లో పాలిటెక్నిక్, డిగ్రీ విద్యార్థులు, సంస్థలు భాగస్వాములు కావాలని అన్నారు. నేషనల్ అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్ స్కీమ్ ద్వారా తెలంగాణలోని యువతకు నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఇంజనీరింగ్, డిప్లొమా, ఆర్ట్స్, సైన్స్, కామర్స్ అభ్యసించిన యువతకు పరిశ్రమలలో నైపుణ్య శిక్షణ అందించడానికి ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని కలెక్టర్ అన్నారు.ఈ పథకం ద్వారా పరిశ్రమలు తమకు అవసరమైన నైపుణ్యం కలిగిన మానవ వనరులను సులభంగా ఎంపిక చేసుకోవచ్చుని, శిక్షణ పొందుతున్న అప్రెంటిస్‌లకు ఇచ్చే స్టైఫండ్‌లో ప్రభుత్వ వాటా నేరుగా డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ ద్వారా అభ్యర్థుల ఖాతాలకు జమ చేయబడుతుందని తెలిపారు. అప్రెంటిస్‌షిప్ పూర్తయిన తర్వాత సంస్థలకు నేరుగా పరిశ్రమ ప్రమాణాలకు తగ్గట్టుగా తయారైన ఉద్యోగులు లభిస్తారని కలెక్టర్ అన్నారు. నేషనల్ అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్ స్కీమ్ పోర్టల్ ద్వారా సంస్థలు అప్రెంటిస్ ఖాళీలను ప్రకటించడం, దరఖాస్తులను పరిశీలించడం, కాంట్రాక్టులను సృష్టించడం వంటివి పూర్తిగా డిజిటల్ విధానంలో చేసుకోవచ్చని కలెక్టర్ అన్నారు. తెలంగాణలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్, ఎంఎస్ఎంఈ సంస్థలు అప్రెంటిస్‌లను నియమించుకోవడానికి నేషనల్ అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్ స్కీమ్ అధికారిక పోర్టల్‌లో తమ సంస్థను నమోదు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జి.ఎం. పరిశ్రమల శాఖ ప్రవీణ్ కుమార్ , లీడ్ బ్యాంకు మేనేజర్ రవి ప్రసాద్, ఆర్టీవో శ్రీనివాస రావు, ఇడి ఎస్సి కార్పొరేషన్ ముజాహిద్, డిడి గిరిజన శాఖ విజయలక్ష్మి, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాస చారి, జిల్లా ఉపాధికల్పన అధికారిణి మాధవి, పరిశ్రమల శాఖ ఏడి నకుల్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## అంగన్వాడీ నిలయమే.. పంచాయతీ కార్యాలయం...!

### అంగన్వాడీలో గ్రామ సభలు

### పంచాయతీ కార్యాలయంలేక ప్రజల ఇక్కట్లు

### గర్భిణీలు బాలింతల సేవలకు అసౌకర్యం

### గ్రామ పంచాయతీ కార్యాలయం పూర్తి చేయించండి

అన్నపురెడ్డిపల్లి, జూన్ 17, (ప్రభాతవార్త)

గ్రామపంచాయతీ కార్యాలయాలు గ్రామీణ స్వయంపాలనతో అభివృద్ధికి అత్యంత ప్రాముఖ్యతను కలిగి ఉంటాయని. గ్రామాల్లో ప్రజలకు చేరువయ్యే ప్రభుత్వసేవలకు గ్రామ కార్యాలయాలు నిలయాలుగా నిలుస్తూ... పాలకవర్గం సమావేశాలు. గ్రామ సభల నిర్వహణతో అభివృద్ధి ప్రణాళికల తీర్మానాలకై... ప్రజల సౌకర్యార్థం ముఖ్య కేంద్రాలుగా ఉంటాయని పాఠకులకు విధితమే. అయితే సదరు గ్రామపంచాయతీకి మాత్రం ప్రజా పాలనలో అంగన్వాడీ కేంద్రమే దిక్కన్నట్లోంది.అన్నపురెడ్డిపల్లి మండలం తొట్టిపంపు గ్రామపంచాయతీ కార్యాలయ నిర్మాణంను ప్రభుత్వం 2023 24 సంవత్సరంలో 20 లక్షలు నిధులుతో మంజూరు చేసింది.నిర్మాణ పనులను చేపట్టించిన గుత్తేదారు. పంచాయతీ కార్యాలయ పనులను తుది రూపం వరుకు చక్కబెట్టారు.కాని ప్లాస్టింగ్. ఫ్లోరింగ్. ఇతరత్రా ఆఖరిదశ పనులను ముగించలేదు. ఏళ్ళతరబడి గడుస్తున్నా గానీ గ్రామ ప్రాథమిక కేంద్ర నిర్మాణం సాకారం కాలేకపోతుంది. ప్రభుత్వ అధికారులకు ఆ గ్రామంలో స్థానిక అంగన్వాడీ కేంద్రమే పంచాయతీ కార్యాలయంగా కొలువైంది.గ్రామంలోని గర్భిణీలు బాలింతలు పిల్లలకు అంగన్వాడీలో అందించే ప్రభుత్వ సేవలైన విద్య. పోషకాహారం. ఆరోగ్య సంబంధిత కార్యక్రమాలకు అసౌకర్యాన్ని కలిగిస్తూ ఆటంకంగా ఉందని గ్రామస్థులు వెల్లడించారు.ప్రజా సమస్యల విజ్ఞప్తులకు వేదికైన పంచాయతీ కార్యాలయం నిర్మాణంపై అధికారుల ఉదాసీనత ఎందుకు చూపుతున్నారోనని. ప్రభుత్వంపై గ్రామస్థులు ఆక్రోషిస్తున్నారు.

# నైరుతి రుతుపవనాల జాప్యంతో రైతుల్లో ఆందోళన



### మొలకెత్తిన పత్తి విత్తనాలు వాడిపోయే ప్రమాదం

### మళ్లీ విత్తనాలు వేయాల్సి వస్తే పెరిగే పెట్టుబడి భారం

పాల్వంచ టౌన్, జూన్ 17, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో తొలకరి వానలతో ఆశాజనకంగా సాగు పనులు ప్రారంభించిన రైతులు ప్రస్తుతం తీవ్ర ఆందోళనలో ఉన్నారు.జూన్ మొదటి వారంలో కురిసిన వర్షాలతో రైతులు పత్తి పంటల విత్తనాలు వేశారు. విత్తనాలు కూడా చక్కగా మొలకెత్తడంతో రైతుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. అయితే గత ఐదు రోజులుగా నైరుతి రుతుపవనాలు మొహం చాటేయడంతో మొలకెత్తిన పత్తి మొక్కలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే మే నెలలో ఆశించిన స్థాయిలో వర్షాలు లేకపోయినా,జూన్ తొలి వారంలో కురిసిన తొలకరి జల్లులతో రైతులు సాగుకు సిద్ధమయ్యారు.వర్షాలు కొనసాగుతాయనే ఆశతో పత్తి విత్తనాలు వేశారు.అయితే ప్రస్తుతం వర్షాలు లేకపోవడంతో పొలాల్లోని మొలకలు తేమ లేక వాడిపోతుండటం రైతులను కలవరపెడుతోంది. ఇదిలా ఉండగా, అధిక ఉష్ణో గ్రతలు కూడా రైతుల ఆందోళనను మరింత పెంచుతున్నాయి. వేసవికాలంతో పోలిస్తే ప్రస్తుతం వేడి తీవ్రత ఎక్కువగా ఉందని రైతులు చెబుతున్నారు.ఇదే పరిస్థితి మరికొన్ని రోజులు కొనసాగితే పంటలకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందని వారు అంటున్నారు.పత్తి సాగుకు ఎకరానికి సుమారు ఐదు నుంచి ఆరు సంచుల విత్తనాలు అవసర మవుతాయని, విత్తనాల కొనుగోలుకే రూ.4,000 నుంచి రూ.5,000 వరకు ఖర్చవుతోందని రైతులు తెలిపారు. అదనంగా కూలీల ఖర్చు సుమారు రూ.1,500 వరకు వస్తోందని పేర్కొన్నారు. మొత్తంగా ఎకరానికి రూ.6,500 నుంచి రూ.7,000 వరకు పెట్టుబడి పెట్టాల్సి వస్తోందన్నారు.ప్రస్తుతం మొలకెత్తిన విత్తనాలు ఎండిపోతే మళ్లీ విత్తనాలు వేయాల్సిన పరిస్థితి ఏర్పడి రైతులపై అదనపు ఆర్థిక భారం పడే అవకాశముందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే గిట్టుబాటు ధరలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు వర్షాభావ పరిస్థితులు మరింత నష్టాన్ని మిగిల్చే ప్రమాదం ఉందని పేర్కొంటున్నారు. మరోవైపు, ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షపాతం తగ్గే అవకాశాలపై కూడా రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం పరిస్థితిని గమనించి రైతులకు అవసరమైన సహాయం అందించాలని రైతులు కోరుతున్నారు.

## యూరియా బుకింగ్ యాప్ ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

### జిల్లా కలెక్టర్ అంకిత్

టేకులపల్లి, ప్రభాతవార్త



టేకులపల్లి మండలం బేతంపూడి సొసైటీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన యూరియా బుకింగ్ యాప్ ప్రారంభించిన భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్ ఐఏఎస్ ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులను ఆర్థికంగా బలోపేతం చేయాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యూరియా బుకింగ్ యాప్ ప్రారంభించడం సంతోషంగా ఉందని గత సంవత్సరం లాగా రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలని ఉద్దేశంతో యాప్ ని అప్ డేటింగ్ చేసి రైతుల ముందు ఉంచామని యూరియా కొనుగోలు విషయంలో రైతులకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చాలా సీరియస్ గా ఉందని అన్నారు యూరియా విషయంలో గత ఏడాదిలాగా అపోహల సృష్టించి రైతులను గందరగోళం చేయద్దని సూచించారు ఈ కార్యక్రమంలో టేకులపల్లి సొసైటీ చైర్మన్ లక్కినేని సురేందర్, జిల్లా నోడల్ అధికారి విద్యాచందన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, ఇల్లందు ఏడీఏ లాల్చంద్, టేకులపల్లి వ్యవసాయ అధికారి అన్నపూర్ణ, స్థానిక సర్పంచ్ బోడ బాలు నాయక్, కాంగ్రెస్ నాయకులు ఈది గణేష్, రెడ్యానాయక్, పలువురు సర్పంచులు సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యం

**పంగిడిపల్లిలో ప్రీ ప్రైమరీ స్కూల్ ప్రారంభం**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా చర్యలు**

ప్రభాత వార్త,కమలాపూర్:

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి, చిన్నారులకు నాణ్యమైన విద్య అందించాలనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పానికి అనుగుణంగా కమలాపూర్ మండలం పంగిడిపల్లి గ్రామంలో ప్రీ ప్రైమరీ స్కూల్ ప్రారంభమైంది.రాష్ట్రవ్యాప్తంగా 5 సంవత్సరాలలోపు చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల వైపు ఆకర్షించేందుకు ముఖ్యమంత్రి 2900 ప్రీ ప్రైమరీ స్కూళ్లను మంజూరు చేశారు. ఇందులో భాగంగా కమలాపూర్ మండలం పంగిడిపల్లి



గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రీ ప్రైమరీ స్కూల్‌ను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ప్రభుత్వ పాఠశాలలో చదివిన వ్యక్తి కాబట్టి ప్రభుత్వ విద్యా వ్యవస్థ ప్రాధాన్యతను బాగా అర్థం చేసుకున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ఆయన చేస్తున్న కృషికి ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, రైతులు, రాజకీయ నాయకులు అందరూ సహకరించాలని కోరారు. తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి, విద్యారంగంలో తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలపాలని పిలుపునిచ్చారు.ప్రీ ప్రైమరీ స్కూల్ ప్రారంభం అనంతరం చిన్నారులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతుల ద్వారా చిన్న వయసు నుంచే విద్యార్థులకు పునాది విద్య అందించేందుకు ఈ పాఠశాలలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీధర్, గ్రామ సర్పంచ్ కళ్యాణి, పాఠశాల హెడ్‌మాస్టర్ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు బాలపురి కనకరత్నం, యుగంధర్, పోడేటి బిక్షపతి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు కొంరయ్యకు అండగా నిలిచిన ఆలయ ఫౌండేషన్

**ఉచితంగా జైపూర్ ఫుట్ అందజేత**

ప్రభాత వార్త,కమలాపూర్:

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం భీంపల్లి గ్రామానికి చెందిన రైతు కుక్కల కొంరయ్యకు ఆలయ ఫౌండేషన్ ఆపన్నహస్తం అందించింది.వ్యవసాయ పనుల్లో ప్రమాదవశాత్తు కొంరయ్య ఎడమకాలు కోల్పోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నడవడానికి కూడా ఇబ్బంది పడుతున్న తన పరిస్థితిని ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణసాగర్ దృష్టికి తీసుకెళ్లారు.విషయం తెలుసుకున్న ఆలయ ఫౌండేషన్ మార్గద



ర్శకులు, ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి వెంటనే స్పందించారు. ఆయన చొరవతో భగవాన్ మహావీర్ హాస్పిటల్, హైదరాబాద్ సౌజన్యంతో కొంరయ్యకు ఉచితంగా జైపూర్ ఫుట్ అమర్చడం జరిగింది.కృత్రిమ కాలు అందడంతో కొంరయ్య ముఖంలో ఆనందం వెల్లివిరిసింది. కష్టకాలంలో ఆదుకున్న ఆలయ ఫౌండేషన్‌కు, ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరికి, భగవాన్ మహావీర్ హాస్పిటల్ సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.పేదలకు వైద్య సాయం అందించడంలో ఆలయ ఫౌండేషన్ ఎప్పటికీ ముందుంటుందని కోఆర్డినేటర్ గాదె గుణసాగర్ తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా నిరుపేదల జీవితాల్లో వెలుగు నింపేందుకు కృషి చేస్తామన్నారు.

## వరదనీటి సమస్య తలెత్తకుండా జెసిబి తో పనులు

## ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

జమ్మికుంట పట్టణ పరిధిలోని 15వ వార్డులో రానున్న వర్షాకాలం దృష్ట్యా వరదనీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యగా కాలువలు తీయడం



కోసం జెసిబి సహాయంతో బుధవారం మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) పనులు ప్రారంభించారు. మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణ పరిధిలోని 30 వార్డులలో రానున్న వర్షాకాలం దృష్ట్యా వరదనీటి సమస్య డ్రైన్ సమస్య తలెత్తకుండా ఉండేందుకు గాను ఒకటి మున్సిపల్ జెసిబి , రెండు ప్రైవేటు జెసిబి లు లీజు తీసుకొని ముందుగా మెర్జుడ్ గ్రామాలు ధర్మారం, రామన్నపల్లి లలో పనులు ప్రారంభించడం జరిగిందని అన్నారు. అన్ని వార్డులలో పనులను పరిశీలించి చేయడం జరుగుతుందని తెలిపారు. మా పాలకవర్గం ఏర్పడి మూడునెలల కాలం పూర్తయిందని అనునిత్యం పట్టణ ప్రజలకు మేము అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కుతాడి తిరుపతి,పాతకాల అనిల్, బొళ్ళ సదానందం పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని రంగనాయకుల గుట్ట వద్ద గల జ్ఞానసరస్వతి అమ్మవారి ఆలయంతో పాటు, పాటిమీద ఆంజనేయ స్వామి దేవాలయంలో అంగన్‌వాడీ చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని ముఖ్య అతిథిగా విచ్చేసి, చిన్నారుల చేత అక్షరాభ్యాసం చేయించారు.



ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని మాట్లాడుతూ... అక్షర రూపం దాల్చుతున్న చిన్నారుల విద్యా ప్రయాణం విజయవంతంగా సాగాలని ఆకాంక్షి ంచారు. పిల్లలంతా ఉన్నతంగా చదువుకుని, మంచి పౌరులుగా ఎదిగి, తమ తల్లిదండ్రులకు, గురువులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సామూహిక అక్షరాభ్యాస మహోత్సవంలో ఐసీడీఎస్ సీడీపీఓ సుగుణ, ఐసీడీఎస్ సూపర్ వైజర్ రమ్య, 5వ వార్డు కౌన్సిలర్ సునీత, అంగన్‌వాడీ టీచర్లు, చిన్నారులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ ఉన్నతశ్రేణి కార్యదర్శిగా బాధ్యతలు

**స్వీకరించిన రుద్రాక్షల మల్లేశం...**

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శిగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో బుధవారం రుద్రాక్షల మల్లేశం ఉన్నత శ్రేణి మార్కెట్ కార్యదర్శిగా పదవి బాధ్యతలు స్వీకరించారు. గత కొంతకాలం క్రితం ఇదే మార్కెట్లో ఉన్నత శ్రేణి కార్యదర్శిగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్లి తిరిగి ఇదే మార్కెట్ కు బదిలీపై వచ్చి విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు వ్యాపారులకు అందుబాటులో ఉండి వ్యవసాయ ఉత్పత్తుల క్రయవిక్రయాల్లో మెరుగైన సేవలు అందిస్తానని అన్నారు.




# చిన్నారుల సంరక్షణ కై గుడిపూడి చేయూత

కారేపల్లి,జూన్ 17 ప్రభాతవార్త

నిరుపేద కుటుంబానికి చెందిన కవలలకు జన్మనిచ్చిన తల్లి అనారోగ్యానికి గురై మృతి చెందడంతో చిన్నారుల సంక్షేమం కోసం ఆ కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు గుడిపూడి తిరుమలరావు ఆర్థికంగాసహకారం అందించడంతోపాటు చిన్నారుల సంరక్షణకు తన వంతు సహకారం అందిస్తానని కుటుంబ సభ్యులకు బాసటగా నిలిచారు సింగరేణి మండలం రేకులగూడెంగ్రామానికి చెందిన చెవుల శ్రీను కుమారుడైన చెవుల రవీందర్



అశ్వినీ దంపతులకు 11 సంవత్సరాల నెలల క్రితం కవలలు జన్మించారు. అయితే ప్రసవ సమయంలో తీవ్ర అనారోగ్యానికి గురి కావడంతో అశ్విని మృతి చెందింది. పుట్టినప్పటినుంచి చిన్నారుల సంరక్షణ కుటుంబానికి భారంగా మారింది. చిన్నారులకు పాలు సమకూర్చడంలో కుటుంబ సభ్యులు నానా ఇబ్బందులు పడుతున్నారు రెండు రోజులకు 700 రూపాయలకు పైగా పాల డబ్బాలకు పెట్టుబడి పెట్టవలసిన పరిస్థితి నెలకొంది. దీంతో దాతల సహకారం కోసం కుటుంబం నిరీక్షి స్తున్న తరుణంలో గేట్ కారేపల్లి గ్రామానికి చెందిన గుడిపూడి ప్రజా సంక్షేమ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాంగ్రెస్ నాయకులు గుడిపూడి తిరుమలరావు విషయం తెలుసుకొనికవల చిన్నారుల పాల కోసం రూ.5వేలు ఆర్థిక సాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా గుడిపూడి మాట్లాడుతూ..చిన్నారుల ఆర్థిక అవసరాల్లో తన వంతు సాయం అందివ్వడం సంతృప్తినిచ్చిందని, బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు.ఆర్థిక సాయం అందజేసిన భరోసా కల్పించారు ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు,మాజీ దేవస్థానం చైర్మన్ అడ్డగోడ ఐలయ్య,రేగులగూడెం సర్పంచ్ మోతి వీరాస్వామి,కాంగ్రెస్ నాయకులు జక్కుల కుమార్,షేక్ హాజీమియా, పొట్లకాయల మహేష్,వీరభద్రం,సామినేని తిరుపతి,ే ంగులగూడెం వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ముచ్చర్ల సర్పంచ్

కామేపల్లి, జూన్ 17 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం ముచ్చర్ల జాస్తిపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ముచ్చర్ల సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ బుధవారం పరి శీలించారు.విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా ఆమె వడ్డించారు.అంగన్వాడీ కేంద్రాలలో అక్షరాభ్యాసం చేశారు.హాస్టల్ బోరు నుండి పాయల్ బజార్ కి వెళ్లే వాటర్ పైప్లైన్ లీకేజీ పనులు కూడా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది,ఉపాధ్యాయులు,

